మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com
epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 120 | 27 శుక్రవారం, మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, కృష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.


తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


## భద్రాచలం అభివృద్ధికి మొత్తం
# రూ.586 కోట్ల నిధులు

- మొదటి దశలో రూ.351 కోట్లతో పనులు ప్రారంభం
- నేటు కళ్యాణోత్సవానికి హాజరవుతున్న సిఎం రేవంత్
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**భద్రాచలం,మార్చి26నేషనలిస్ట్ వాయిస్**



శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మొత్తం రూ.586 కోట్లతో రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు.

మిగతా 2 లో



## దావోస్ పర్యటనలో రూ.2.19 లక్షల కోట్లు
# పెట్టుబడులు

- విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మార్చి26నేషనలిస్ట్ వాయిస్**

దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై శాసనసభలో విపక్ష సభ్యులు చేసిన విమర్శలను మంత్రి శ్రీధర్‌బాబు తిప్పికొట్టారు. దావోస్ పర్యటనల్లో తెలంగాణకు రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పెట్టుబడిదారులతో ప్రభుత్వం 44 ఎంవోయూలు కుదుర్చుకుందని వెల్లడించారు.

మిగతా 2 లో

## ఇండ్లలోనే పరిశ్రమలు జిహెచ్ఎంసి
# అధికారుల చేతివాటం

కాలుష్యంతో స్థానికుల ఇబ్బందులు.

అధికారులకు తెలిసీ మొద్దు నిద్ర.

ట్యాక్స్ కట్టకుండానే నిర్వహణ లంచాలతో కానిచ్చేస్తున్న ట్యాక్స్ ఆఫీసర్లు

కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు

హైకోర్టు ఆదేశాలు బేఖాతరు




02

# మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

టిప్పర్‌ను ఢీకొని మంటల్లో దగ్ధం

13మంది ప్రయాణికుల మృతి


పలువురికి తీవ్ర గాయాలు

02



## నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని
# వీడియో కాన్ఫరెన్స్

**పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్**



**న్యూఢిల్లీ,మార్చి26నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్య మంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు.

మిగతా 2 లో

# వినియోగదారులకు షాక్

పెట్రో, డీజిల్ ధరలు పెంచి నయారా

02



# మార్కాపురం మృతులకు కేబినేట్ సంతాపం

మృతుల కుటుంబాలకు 5లక్షల చొప్పన పరిహారం

క్షగాత్రులకు 2 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయం

**అమరావతి,మార్చి26నేషనలిస్ట్ వాయిస్**

ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ కేబినెట్ భేటీలో చర్చించారు. మృతుల కుటుంబాలకు మంత్రివర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా బస్సు ప్రమాద బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# అన్ని బాగోతాలు ... బయట పెట్టబోతున్నాం

- గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం
- ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు
- ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం
- విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం
- సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి



02

# ఇండ్లలోనే పరిశ్రమలు
# జిహెచ్ఎంసి అధికారుల చేతివాటం

మొదటిపేజీ తరువాయి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ హైదరాబాద్ మార్చి 26**

జీహెచ్ఎంసీ సర్కిల్-40 పరిధిలోని బన్సీలాల్ పేట్ అరుణ్ జ్యోతి కాలనీ నివాసితులు నరకప్రాయమైన జీవితాన్ని గడుపుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల మధ్యే కొనసాగుతున్న చిన్న పరిశ్రమల(ఇనుప బోల్టుల తయారీ కేంద్రాలు) తో కాలుష్యం బారినపడి స్థానికులు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటు న్నారు.ఈ తయారీ యూనిట్ల నిర్వాహకులు ఏకంగా రోడ్లపైనే పనులు నిర్వహిస్తుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగు తోంది. యంత్రాల నుంచి వెలువడే మితి మీరిన శబ్దం,దుమ్ము, వాయు కాలుష్యం కారణంగా కాలనీవాసులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. అంతేకాకుండా.భారీ యంత్రాల వైబ్రేషన్ల వల్ల తమ ఇళ్ల గోడలకు బీటలు వారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో,గతంలో బాధితులు హైకోర్టును ఆశ్రయించారు.స్పందించిన న్యాయస్థానం నివాస ప్రాంతాల్లో పరిశ్రమల నిర్వహణపై సమగ్ర విచారణ జరిపి,తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.ఇరు పక్షాల వాదనలు విని నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేస్తూ హియరింగ్ నోటీసులు జారీ చేసినప్పటికీ,క్షేత్రస్థాయిలో ఇప్పటివరకు ఎలాంటి మార్పు రాలేదని బాధితులు వాపోతున్నారు.జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్ననాథుడే లేడు. పరిస్థితి ఎంత దయనీయంగా ఉందంటే.. ఓ తయారీకేంద్రం ఉండే ఇంటికి పన్ను కొన్ని రోజుల వరకు కేవలం రూ.65 ఉండటం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. .అదీకాకుండా, రెసిడెన్షియల్ కోసం నిర్వహించాల్సిన ఇంటిని,కమర్షియల్ కోసం వాడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇంటి నెంబర్లు: 6-6-269/66, 6-6-269/67, 6-6-260/70 కలిగిన ఇండ్లలో 30 ఏళ్లుగా పరిశ్రమ నిర్వహిస్తున్నా జీహెచ్ఎంసీ అధికారులు ఇటువైపు చూస్తున్న దాఖలాలు లేవు. జీఎస్టీ లేదు.. జీహెచ్ఎంసీ ట్రేడ్ లైసెన్స్ లేదు.. సేల్స్ ట్యాక్స్ కూడా లేనట్లు తెలుస్తోంది. ఇల్లీగల్ పరిశ్రమల నిర్వహణపై అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల ప్రాంతాలు కోరుతున్నారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ పుష్పలతను వివరణ కోరగా.. హైకోర్టు ఆదేశాల మేరకు విచారణ జరిపి,నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హైకోర్టు ఆర్డర్ వచ్చి నాలుగు నెలలు అవుతున్నా, ఇప్పటి దాకా చర్యలు తీసుకోకపోవడం అలసత్వమైతే,ఫిర్యాదు చేస్తే గానీ డిప్యూటీ కమిషనర్ నిద్ర నుంచి తేరుకోకపోవడం గమనార్హం.

## భక్తి భావానికి ప్రతీకగా శ్రీ సీతారాముల వారి దేవస్థానంలో ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు

### శ్రీరామనవమి సందర్భంగా గుడి అలంకరణకై నూతన లైట్లను అందజేసిన సర్పంచ్ పోలేబోయిన సుజాత

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26, పినపాక ప్రతినిధి.**

కరకగూడెం మండలం, కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ సీతారాముల వారి దేవస్థానంలో జరగనున్న శ్రీరామనవమి (శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం) పురస్కరించుకొని ఆలయ ప్రాంగణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ఆలయ పరిసరాలు శుభ్రం చేయించి గుడి అలంకరణకై నూతన లైట్లను అందజేసిన సర్పంచ్ పోలేబోయిన సుజాత, ఉప సర్పంచ్, బుడగం రాము మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,శ్రీ సీతారాముల వారి ఆశీస్సులతో గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, శ్రీరామనవమి వేడుకలు శాంతి, ఐక్యతతో ఘనంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, పెద్దలు జలగం రామ చంద్రు, శేఖర్, మురళీ, కృష్ణ,మండల నాయకులు, కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు..



## సింగరేణి కొత్త గనుల అభివృద్ధికి శ్రీకారం

**( నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26, పినపాక ప్రతినిధి**

తాను మరణించినా సింగరేణి కార్మికుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ ముఖ్యమంత్రి కీర్తిశేషులు, శ్రీ జలగం వెంగళరావు జిల్లా ప్రజల్లో చిరస్మరణీయులు గా నిలిచారు. సింగరేణి కొత్త గనుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన నాటి సీఎం ల లో వెంగళరావు ప్రధములుగా నిలిచారు. సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ రైలు మంజూరు చేయించిన ఘనత కూడా శ్రీ వెంగళరావుదే. పాల్వంచలో పరిశ్రమల స్థాపనలో ఆయన చూపెట్టిన చొరవ ఖమ్మం జిల్లా ప్రజలు ఎప్పటికీ మరువరు మణుగూరులో అపార బొగ్గు నిలువలు ఉన్నట్లు సింగరేణి సమాచారంతో బొగ్గు బావులను ప్రారంభించారు, సందర్భంగా శ్రీ పాక బుచ్చయ్య ఇంటి ముందు జరిగిన భారీ బహిరంగ సభలో నాటి ముఖ్యమంత్రి హోదాలో వెంగళరావు ప్రసంగిస్తూ మణుగూరులో 100 సంవత్సరాలకు సరిపడే బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని భవిష్యత్తులో మణుగూరు మరో బొంబాయి గా మారే అవకాశం లేకపోలేదని 1971వ సంవత్సరంలో అన్న మాటలు నిజమవబోతున్నాయి, హెవీ వాటర్ ప్లాంట్ పేపర్ బోర్డ్ సింగరేణి బొగ్గు గనులు బి టి ఎస్ విద్యుత్ పవర్ ప్లాంట్లతో మణుగూరు వేగవంతంగా అభివృద్ధి చెందింది. పర్ణశాల నుండి గోదావరిపై వంతెన పడితే నాడు శ్రీ వెంగళరావు మాటలు నిజం కాక మానదు. - కురి రాజేశ్వరరావు.




మొదటిపేజీ తరువాయి

## మార్కాపురం మృతులకు కేబినేట్ సంతాపం

కోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్కాపురం మండలం రాయవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 14 మంది సజీవ దహనం అయ్యారు. ప్రైవేటు బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 14 మంది చనిపోగా.. 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం మూడు కమిషనరేట్ల పరిధిలో చేర్చడం పట్ల ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అసహనం. హైదరాబాదులో వద్దు

### సైబరాబాద్ లేదా ఫోర్త్ సిటీలో చేర్చాలని అసెంబ్లీలో గళం విప్పిన ప్రకాష్ గౌడ్.

**శంషాబాద్. మార్చి 26. నేషనలిస్ట్ వాయిస్**



తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కొంత భాగాన్ని హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మరికొంత భాగాన్ని సైబరాబాద్ కమిషనరేట్ పరిధి లో మరికొంత భాగాన్ని ఫోర్త్ సిటీ కమిషనరేట్ పరిధిలో చేర్చడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం జరిగిన శాసనసభ సమావేశాలలో ఆయన తన గళం వినిపించారు. రాజేంద్రనగర్ శాసనసభ నియోజకవర్గాన్ని మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో చేర్చడం వలన పరిపాలన సౌలభ్యం లేకుండా పోతుందని ఆయన స్పీకర్ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతన పోలీస్ కమిషనరేట్ లను ఏర్పాటు చేస్తూ వాటి పరిధులను విభజిస్తూ తీసుకున్న నిర్ణయంతో తన నియోజకవర్గం ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. రాజధాని నగరం చుట్టూ ఏర్పాటు చేసిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో కొంత భాగం. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో మరికొంత భాగం. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ లో మిగతా భాగాన్ని విలీనం చేయడం ద్వారా సమస్యలను తీసుకొని వచ్చే ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేసి రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కానీ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ లో కానీ భాగం చేయాలని కోరారు.

## గోల్కొండ సెక్షన్ ఆఫీసర్ ప్రభావతి బదిలీ

### సెక్షన్ ఆఫీసర్ ప్రకాష్ కు అదనపు బాధ్యతలు

**హైదరాబాద్,మెహిదిపట్నం: నేషనలిస్ట్ వాయిస్**



జిహెచ్ఎంసి పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగం లో బదిలీలు చేపట్టారు. గురువారం ఉన్నతాధికారులు చేపట్టిన బదిలీలో భాగంగా గోల్కొండ జోన్ పరిధిలోని గోల్కొండ సర్కిల్ సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రభావతి ని యాకుత్ పురా కు బదిలీ చేశారు. కాగా ఖాళీ అయిన ఆ స్థానంలో మాసాబ్ ట్యాంక్ సర్కిల్ సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ కు మాసాబ్ ట్యాంక్ తో పాటు గోల్కొండ సర్కిల్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## దావోస్ పర్యటనలో రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి

మరో 3 కంపెనీలకు రూ.30 వేల కోట్ల పెట్టుబడుల కోసం భూముల గుర్తింపు చర్యలు చేశామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో 11 కంపెనీలు కార్యకలాపాలు జరిగాయని అన్నారు. నిజామాబాద్ లో 681 సీట్ల సామర్థ్యంతో ఐటి టవర్ నిర్మించామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో ప్రస్తుతం 276 మంది ఉద్యోగాలు పనిచేస్తున్నారని అన్నారు. పెట్టుబడుల ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని, పరిశ్రమల ఏర్పాటు వల్ల రాష్ట్రానికి బహుళ ప్రయోజనాలు, ఉపాధి లభిస్తుందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## బస్సు ప్రమాద ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం వద్ద తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 13 మంది సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, ్గ÷ర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

**మార్కాపురం,మార్చి26నేషనలిస్ట్ వాయిస్ .**

మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్ల నిధులు

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శు క్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరఫున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశర చేశారు.

## వినియోగదారులకు షాక్

### పెట్రో, డీజిల్ ధరలు పెంచి నయారా

**న్యూఢిల్లీ,మార్చి26నేషనలిస్ట్ వాయిస్ .**

ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదారులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఆయా రాష్ట్రాలు విధించే వ్యాట్ ఆధారంగా ఈ పెంపు వర్తిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పెంపు గరిష్ఠంగా రూ.5.30 వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ పంపులు ఉండగా.. రష్యా చమురు సంస్థ అయిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ 6,967 పెట్రోల్ పంపులను ఆపరేట్ చేస్తోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరో ప్రముఖ ప్రైవేటురంగ చమురు సంస్థ రిలయన్స్-బీపీ మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. దేశవ్యాప్తంగా 2,185 ఔట్‌లెట్లను జియో-బీపీ నిర్వహిస్తోంది. సుమారు 90 శాతం మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వరంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ మాత్రం సాధారణ పెట్రోల్, డీజల్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. ప్రీమియం పెట్రోల్ ధరను మాత్రం రూ.2.30 మేరకు ఇటీవల సవరించాయి. ఇండస్ట్రియల్ డీజిల్‌ను లీటరుకు రూ.22 చొప్పున పెంచాయి.

## అన్ని బాగోతాలు ...బయటపెట్టబోతున్నాం

మొదటిపేజీ తరువాయి

ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

# ఐక్యత సందేశం...

**మార్చ్ 26 ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల జడ్పీహెచ్ఎస్‌లో పీఎం కార్యక్రమంలో భాగంగా 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమం హిందీ ఉపాధ్యాయురాలు డి. సమిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు హర్యానా, తెలంగాణ రాష్ట్రాల సంప్రదా యాలను ప్రతిబింబించేలా వివిధ ప్రదర్శనలు, నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. వివిధ రాష్ట్రాల సంప్రదాయ వస్త్రధారణలో బాలికలు ప్రత్యేకంగా మెప్పించారు. కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌లో తెలంగాణ, హర్యానా వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించి విక్రయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ దేశంలో విభిన్న సంస్కృతులు, భాషలు ఉన్నప్పటికీ భారతదేశం ఐక్యతతో నిలుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు.....

**మార్చ్ 26 ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో శ్రీ రామనవమి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం కర్మణ పుణ్యవచనం నిర్వహించగా, అనంతరం యాగశాలలో ప్రత్యేక యాగాలు నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు శోభాయాత్ర (శావా ఊరేగింపు) వైభవంగా జరిగింది. ఈ ఊరేగింపులో గ్రామ మహిళలు మంగళహారతులతో భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు. శుక్రవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరగనుంది. రాత్రి 8 గంటలకు రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదే విధంగా శనివారం రోజున భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ ఉత్సవాలకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు.



# నకిలీ పత్రాలతో ప్లాట్ల దందా...

## నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దమ్మన్నపేట గ్రామంలో

### అమాయక ప్రజల ఆశలను రిక్క దినకర్ గ్రామ కార్యదర్శి కలిసి చేసిన మాయజాలం

కమ్మరి లింగాచరి తెలిపిన వివరాల ప్రకారం తన ప్లాట్ ఇతరులకు రిక్కా దినకర్ వేరే వారికి నకిలీ పత్రాలు సృష్టించి, ఒకే ప్లాట్‌ను పలువురికి రిజిస్ట్రేషన్ చేస్తూ లక్షల రూపాయల మోసానికి పాల్పడుతున్నారనీ అన్నారు. ఈ భూ కబ్జా ఉదంతం స్థానికంగా కలకలం రేపుతోంది. ధర్పల్లి మండల యూత్ ప్రెసిడెంట్ రిక్క దినాకర్ కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటూ ధర్పల్లి మండలం దమ్మపేట గ్రామంలో గల కమ్మరి లింగ చారి కి గవర్నమెంట్ ఎస్సీ కాలనీలో ప్లాట్ ఇవ్వడం జరిగింది. దానిని రిక్క దినకర్ ఇతరుల పేరున రిజిస్ట్రేషన్ చేయించినట్టు బాధితులు లాబో ధిబో మని మొత్తుకుంటున్నారు. అక్కడున్న ప్లాట్ భూమిని తమదేనని నమ్మబలికారు. నకిలీ సేల్ డీడ్లు, ఫోర్జరీ సంతకాలతో పత్రాలు సిద్ధం చేశారు. జీ పీ సెక్రెటరీ కార్తీక్ ఇందులో పాత్ర పోషించినట్టు బాధితులు తమ ప్లాట్లలో తీరా విచారిస్తే, ఆ భూమి ఇప్పటికే వేరే వ్యక్తుల పేరిట ఉందని, నిందితులు సృష్టించినవి అన్ని దొంగ పత్రాలని తేలింది. ఒకే ప్లాట్‌ను వేరే వారిపై రిజిస్ట్రేషన్ చేసినట్లు కూడా గుర్తించారు. బాధితులకు న్యాయం చేసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# వరల్డ్ లార్జెస్ట్ పార్టీ బిజెపి తిరుగులేని శక్తిగా బిజెపి

**గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా బిజెపి విస్తరించింది.**

**కరీంనగర్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేశాం....గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేస్తాం...**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**





నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ సిద్ధాంతంతో, ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా, వరల్డ్ లార్జెస్ట్ పార్టీగా, తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 24 వ డివిజన్ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజున డివిజన్లోని గుండి హనుమాన్ వద్ద నూతనంగా నిర్మించిన బిజెపి జెండా గద్దె, పార్టీ జెండా ఆవిష్కరణ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రపదమంగా డివిజన్లో కాషాయ జెండా ఎగిరిందని, కార్పొరేటర్ గా సత్యనారాయణ రెడ్డి ఘన విజయం సాధించి, డివిజన్లో పార్టీ జెండా గద్దెను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. నేడు బీజేపీ గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. బిజెపి మోది సర్కార్ పాలనతోనే నేడు దేశం సుభిక్షంగా ఉందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు, అగ్రరాజ్యాలు యుద్దాలతో కొట్టుమిట్టాడుతుంటే, మోదీ ప్రభుత్వం సుస్థిర పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలకు నేడు మోడీ ప్రభుత్వ పాలన విధానం దిక్సూచిగా మారిందన్నారు. భారతదేశం నేడు విశ్వ గురువు స్థాయికి చేరుకుందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, ప్రజల సంక్షేమం, అభివృద్ధి, భద్రత కోసం బిజెపి నిరంతరం ఆలోచిస్తుందన్నారు. కానీ దేశంలోని అనేక పార్టీలు మాత్రం బిజెపి విధానాలకు భిన్నంగా ఉంటాయని, ఆయా పార్టీ లు, మనం బాగుంటే చాలు, మన కుటుంబం బాగుంటే చాలు అనుకునే స్వార్థం తో నే నేటికీ రాజకీయాలు చేస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. భవిష్యత్తు అంతా బిజెపి దేనని, కరీంనగర్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేసినట్టే, గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీమేయర్: వై. సునీల్ రావు, వెస్ట్ జోన్ అధ్యక్షులుజాడి బాల్ రెడ్డి, అధికార ప్రతినిధి: ఊగేల సుధాకర్ పటేల్, నాయకులుగుజ్జ శ్రీనివాస్, డివిజన్ వాసులు అట్ల జగన్ రెడ్డి, కుటాడి శ్రీనివాస్, విష్ణు వర్ధన్, ప్రశాంత్, స్వామి, ఆంజనేయులు, గంగసాని మునీన్దర్, దాసరి రాజి రెడ్డి, తదితరుల పాల్గొన్నారు.

# మరణానంతరం కూడా ప్రాణదాతగా నిలిచిన మానవత్వానికి నిలువుటద్దం హెడ్ కానిస్టేబుల్ నల్లాల లక్ష్మీరాజం

**నేషనలిస్ట్ వాయిస్ బ్యూరో కోరుట్ల న్యూస్ (మార్చ్ 26):**



కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నల్లాల లక్ష్మీరాజం ఆకస్మిక మరణం జిల్లా పోలీస్ శాఖకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. విధి నిర్వహణలోనే కాకుండా, మరణానంతరం కూడా తన అవయవాలను దానం చేసి మరో ఇద్దరికి ప్రాణదాతగా నిలిచిన ఆయన, పోలీస్ అంటే కేవలం రక్షణ మాత్రమే కాదు, మానవత్వానికి ప్రతీక అని మరోసారి చాటిచెప్పారు. ఇలాంటి దుఃఖ సమయంలో కూడా ఆయన భార్య రాధ చూపిన ధైర్యం, తీసుకున్న గొప్ప నిర్ణయం సమాజానికి ఆదర్శప్రాయంగా నిలిచింది. భర్త మరణంతో పుట్టెడు శోకంలో ఉన్నప్పటికీ, ఆయన అవయవాలను దానం చేయాలని ఆమె తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రశంసనీయమైనది. లక్ష్మీరాజం రెండు కిడ్నీలను దానం చేయడం ద్వారా ఇద్దరు వ్యక్తులకు పునర్జన్మ లభించి, వారి కుటుంబాల్లో ఆనందం నింపింది. మరణించినా మరొకరి రూపంలో జీవించడం కంటే గొప్ప సాఫల్యం మరొకటి లేదని ఈ సంఘటన స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లక్ష్మీరాజం మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన చేసిన అవయవ దానం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# వంగేటి వెంకట రెడ్డి భౌతిక కాయనికి నివాళ్ళు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26**

గురువారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 29 వ వార్డు శ్రీరామ్ నగర్ కి చెందిన వంగేటి వెంకటరెడ్డి గురువారం అనారోగ్య కారణం తో వారి స్వగృహం నందు తుది శ్వాస విడిచారు. స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకొని వెంకటరెడ్డి స్వగృహం కి వెళ్లి పూలమాల వేసి వారి భౌతికకాయనికి ఘన నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, నూకల రామ్మోహన్ రెడ్డి . వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు 28 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం శేషి రెడ్డి, గుర్రం రాకేష్ రెడ్డి, కొత్తా ఉపేంద్ర రెడ్డి, తిప్పన ఉపేంద్ర రెడ్డి, నాలాబోలు మధుసూదన్ రెడ్డి, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, కొక్కు రాజు, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన

## దిరిశాల దీపక్ నాయక్... నర్సీ రెడ్డి

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26**

ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చొరవతో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన వివాహ కానుక కళ్యాణ లక్ష్మి చెక్కులను.. లబ్ధిదారులైన 1. చిలుముల రూతమ్మ 2. మాచర్ల స్వరూప రాణి 3. బొడ్డు రమాదేవి కి.... పాపడపల్లి మరియు విఆర్ బంజర గ్రామాలలో పంపిణీ చేసిన... ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు రఘునాధపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ నాయక్ సమన్వయ కమిటీ సభ్యులు రాము నాయక్ , చిమ్మపూడిసర్పంచ్. నర్సిరెడ్డి , ఆయా గ్రామాల సర్పంచులు ఉయ్యూరి వెంకటనారాయణ రావు , వి ఆర్ బంజర సర్పంచ్ భూక్య రమణయ్య మరియు వారితో పాటు బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్ , ఉపసర్పంచ్ అక్కినపల్లి ఉపేందర్ , లక్క కొండలు పాల్గొన్నారు.. ఈ విషయమై లబ్ధిదారుల కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షంవ్యక్తం చేసినారు..




# పోచంపల్లి లో మార్చ్ 23 న జరిగే ధర్నా కరపత్రాలను ఆవిష్కరించిన

## హమాలీ కార్మికులు

## పి వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 26**

యాదాద్రి భువనగిరి జిల్లా, కార్మికుల శ్రమను దండిగా జలగలా జుర్రుకోవడానికి ముందుకు తెస్తున్న 4 లేబర్ కోడ్ ల వలన కార్మికులకు,ఉద్యోగులకు, శ్రమ మీద ఆధారపడిన అందరికీ తీవ్ర నష్టం పొంచి ఉన్నదని పీ వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ అన్నారు. 4 లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని కేంద్ర బీ జే పీ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఐ.ఎఫ్.టి.యు జాతీయ కమిటీ పిలుపు మేరకు మార్చ్ 23 న హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నా కరపత్రాలను పోచంపల్లి లో హమాలీ కార్మికులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ,ఈ కోడ్ లు వేతనాలు పెంచాలని అడిగే హక్కును హరించివేస్తాయని,క్రమబద్ధీకరణను లేకుండా చేస్తుందని,8 గంటల పనిని రద్దు చేసి 12 గంటలు పనిని ముందుకు తెస్తుందని,సమ్మెలు చేసే హక్కును,యూనియన్ లు పెట్టుకునే స్వేచ్చను నిర్మూలిస్తుందని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం,లాభాల్లో ఉన్న వాటన్నింటినీ కూడా అమ్మివేయడానికే ఈ 4 లేబర్ కోడ్ లు ఉపయోగపడతాయని ఈ కోడ్ ల వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు లేవని అన్నారు.స్పష్టం చేశారు. బడా కార్పోరేట్,పారిశ్రామిక వేత్తల ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చుతాయని, మరింత సంపన్నులను చేస్తూ కార్మికుల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తాయని,కార్మికులు నిర్ద్వందంగా ఈ లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు అవిశ్రాంతంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షుడు తంగెళ్ళ సత్తయ్య,సైదుగాని అచ్చయ్య,రావుల చెన్నయ్య,చింతల లక్ష్మయ్య,సైదులు గాని ఎల్లయ్య,మైల వెంకటేశం, రావుల పోచయ్య,గుణముని నరసింహ,చెక్క శీను,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కార్పొరేషన్ ఉద్యోగులను ఒకే తాటి మీద కు తీసుకొస్తాం

ఉద్యోగులందరి తో మున్సిపల్ ఉద్యోగ జే ఏ సి ఏర్పాటు చేస్తాం

సుమారు 1200 మంది ఉద్యోగులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తాం

ఖమ్మం కార్పొరేషన్ లో కార్పొరేటర్ల కొందరి ఏక పక్ష ధోరణి ని అడ్డుకుంటాం

ఖమ్మం జిల్లా లోని అన్ని ఉద్యోగ సంఘాల మద్దతు మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26**

గురువారం సాయంత్రం జే ఏ సి కార్యాలయం లో ఖమ్మం కార్పొరేషన్ లోని ముఖ్య నాయకులు తో జే ఏ సి ఏర్పాటు కి సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఖమ్మం జిల్లా ఉద్యోగ జే ఏ సి ఛైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో టీ ఎన్జీ ఓ కార్యాలయం లొ ఖమ్మం కార్పొరేషన్ లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ముఖ్య ఉద్యోగ నేతల తో జే ఏ సి కి సంబంధించిన అంశాల పై చర్చించడం జరిగింది.ఇటీవల నిర్దిష్ట అభియోగం లేకుండా ఒక ఉద్యోగిని సరెండర్ చేయాలన్న కార్పొరేటర్ ల తీర్మానాన్ని ఉద్యోగులందరూ వ్యతిరేకించారు.చాలా మంది కార్పొరేటర్ లు మాకు విషయం చెప్పకుండా తీర్మాన కాపీ ల మీద సంతకాలు సేకరించారని ఉద్యోగ సంఘాల నేతల వద్ద చెప్పారని ఇదే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఉద్యోగ సంఘాల నేతలు తెలియ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ లో పనిచేస్తున్న సుమారు 1200 మంది ఉద్యోగుల తో ఉద్యోగ జె ఏ సి ఏర్పాటు చేసి ఉమ్మడి సమస్యల పరిష్కారం కోసం ఒక వేదిక ను ఏర్పాటు చేయడానికి ఈ రోజు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు . ఈ సమావేశంలో టీ ఎన్జీ ఓ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీ ఎన్జీ ఓ కార్యదర్శి వేలాద్రి , టీ ఎన్జీ ఓ జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్,నాల్గొవ తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్ష కార్యదర్శులు బిక్కు, రమణ, టీ ఎన్జీ ఓ ఖమ్మం పట్టణ అధ్యక్షులు ప్రభాకర చారి,మున్సిపల్ ఉద్యోగుల ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, శ్రీనివాస్, మున్సిపల్ ఉద్యోగుల నాల్గొవ సంఘం అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు , వెంకట లక్ష్మి .బుర్రి నాగేశ్వర రావు ,హేమంత్,కవిత.రవీందర్,నాగరాజు,వసంత,ప్రేమ్ రెడ్డి ,సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు .






# రూ.5 లక్షల్లోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం

**(నేషనలిస్ట్ వాయిస్)జిల్లా ప్రతినిధి మార్చి 26**

కేవలం మూడు నెలల్లోనే పనులన్నీ పూర్తి 400 చదరపు ఫీట్లలో జిల్లాలోని ఆయా మండలాల్లో 11 మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించిన గృహ నిర్మాణ శాఖ ఆధునిక సాంకేతికతో ఫిల్లర్ రూఫింగ్ విధానంలో స్లాబ్ నిర్మాణం సొంత ఇంటి కల నిజం చేసుకోవాలనుకునే అర్హులకు సదవకాశం ఇల్లు లేని వారి సొంత ఇంటి కల నిజం చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతుంది. మోడల్ హౌస్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించింది. 400 చదరపు ఫీట్లలో రూపాయలు ఐదు లక్షలతో ఇల్లు పూర్తవుతుందని స్పష్టం చేసింది గృహ నిర్మాణ శాఖ. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతోనే నూతన సాంకేతికత, అద్భుతమైన డిజైన్ లో స్లాబ్ తో ఇందిరమ్మ ఇల్లు పక్కాగా నిర్మించింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన వారి సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. నిర్దేశించిన 400 నుంచి 600 చదరపు ఫీట్ల వరకు నిర్మించుకోవచ్చని, వారికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడతల్లో నిర్మాణానికి అనుగుణంగా నేరుగా లబ్ధిదారు బ్యాంక్ ఖాతాలో జమ అయ్యేలా ఏర్పాట్లు చేసింది. పేదలకు 400 చదరపు ఫీట్లలో రూపాయలు ఐదు లక్షలు ఇల్లు నిర్మించుకునేలా స్పష్టమైన కార్యాచరణ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో గృహ నిర్మాణ శాఖ మోడల్ నిర్మాణాలను జిల్లాలో చేపట్టింది.

### జిల్లాలో 11 నిర్మాణాలు పూర్తి

గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 11 మోడల్ ఇందిరమ్మ మోడల్ ఇండ్లను 400 చదరపు ఫీట్లలో ఒక ప్రణాళిక ప్రకారం కేవలం మూడు నెలల కాలంలోనే రూ. ఐదు లక్షలతో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు.

### ఇబ్బందులు దూరం చేసేందుకు కమిటీల సేవలు

గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మోడల్ హౌస్ లను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారు. ప్రతి మోడల్ హౌస్ లో ఒక హాల్, బెడ్ రూమ్ దానికి అటాచ్డ్ బాత్రూం, అలాగే కిచెన్ సదుపాయాలతో ఇంటిని పూర్తి చేశారు. గోడల నిర్మాణానికి సిమెంటు ఇటుకలు వినియోగించారు. కిటికీలు, దర్వాజలు చెదలు పట్టకుండా చాలా కాలం మన్నికగా ఉండేలా సిమెంటు ఫ్రేములు వినియోగించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు సహాయం అందించేందుకు ఇందిరమ్మ కమిటీలు, హౌసింగ్, ఇతర శాఖల అధికారులు అందుబాటులో ఉన్నారు. ఇంటి నిర్మాణ సామగ్రి, ఇతర ఇబ్బందులను దూరం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.




### ఎండాకాలం చల్లగా.. చలికాలం వెచ్చగా

ఇందిరమ్మ మోడల్ హౌస్ లు ఎండాకాలంలో చల్లగాను, చలికాలంలో వెచ్చగా ఉండేలా సాంకేతికతను ఉపయోగించారు. స్లాబు నిర్మాణంలో ఫిల్లర్ రూఫింగ్ విధానాన్ని వినియోగించారు. ఇందులో సాధారణ ఇళ్లతో పోలిస్తే స్లాబ్ నిర్మాణంలో 40 శాతం ఖర్చు ఆదా అవుతుంది. కాంక్రీట్, ఐరన్ తక్కువగా ఉపయోగిస్తారు. స్లాబ్ చూడడానికి కూడా ఎంతో అందంగా కనిపిస్తుంది.

### దీర్ఘకాలం పాటు మన్నికగా ఉండేలా

గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో రూ. 5 లక్షలలోనే ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశారు. నాణ్యతలో కూడా ఇలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా పూర్తి చేశారు. దీర్ఘకాలం పాటు నిలిచి ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక సహాయం లోనే ఇంటి నిర్మాణాన్ని చేశారు.

### ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా

జిల్లాలోని అర్హులైన వారు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం ఐదు లక్షల తోనే పూర్తిచేసేలా ప్రతి మండల కేంద్రం అలాగే మున్సిపాలిటీలో హౌసింగ్ అధికారులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారు. అర్హులైన వారందరూ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకునే అవకాశం ఉందన్నారు.

# ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధాన్ని మోడీ ఖండించాలి

**(నేషనలిస్ట్ వాయిస్)జిల్లా ప్రతినిధి మార్చి 26**

మోడీ వైపల్యం వల్లే గ్యాస్ పెట్రోల్ డీజిల్ ఇబ్బందులు యుద్ధం వద్దు శాంతి ముద్దు అంటూ సిరిసిల్ల లో సిపిఎం నిరసన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి అబ్బాస్ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలని, ప్రపంచ శాంతి కోసం భారత ప్రభుత్వం ఇతర దేశాలతో కలిసి కృషి చేయాలని మోడీ వైపల్యం వల్లే గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడి భారత ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు యుద్ధం వద్దు శాంతి ముద్దు గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరతను అరికట్టాలని కోరుతూ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అంతకుముందు నెహ్రూ నగర్ ఆర్ఎంపి భవన్ లో సిపిఎం జిల్లా స్థాయి విస్తృత సమావేశం ఆ పార్టీ కార్యదర్శ వర్గ సభ్యులు తెగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు 29న చార్మినార్ వద్ద నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించాలని లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష రాజకీయ పార్టీలు, సంస్థలు నిర్ణయించాయి.ఈ ర్యాలీ విజయవంతం కోసం హైదరాబాద్ ఉర్దూ ఘర్ లో మంగళవారం ఆల్ పార్టీల సమావేశం మాజీ ఎంపీ అజీజ్ పాష అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. అబ్బాస్ మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ దేశాలు అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కనీసం మానవత విలువలు పాటించకుండా దాడి చేయడాన్ని ప్రపంచమంతా ముక్త కంఠంతో ఖండించాలని అన్నారు. ఇరాన్ అంతర్జాతీయ అణు ఒప్పందానికి అనుగుణంగా విద్యుత్ ప్రయోజనాలకే అణు కార్యక్రమం చేపడతామని ప్రకటించిందన్నారు ఇరాన్ అణుబాంబు తయారు చేయడం లేదని అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం ప్రకటించిందని అయినా అణ్వాయుధాలు ఉన్నాయనే నెపంతో దాడి చేయడం దుర్మార్గం అని అన్నారు. ఇరాన్ లో తన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ప్రతిష్టించి ఇరాన్ చమురు నిల్వలను కొల్లగొట్టాలనే కుట్రతోనే అమెరికా ఇలాంటి దుస్సాహసానికి పాల్పడిందని విమర్శించారు. భారత ప్రభుత్వం మన అలీన విదేశాంగ విధానాన్ని వదిలేసి అమెరికా ఇజ్రాయిల్ వైపు మొగ్గు చూపుతున్నదని, యుద్ధం ఆపడానికి కృషి చేయకుండా అమెరికాకు లొంగుబాటు వైఖరి తీసుకున్నదని దుయ్యబట్టారు. యుద్ధం వల్ల గ్యాస్ సిలిండర్ల ధరలు పెరిగి సాధారణ ప్రజల పైన వేల కోట్ల రూపాయల భారం పడింది. గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా ప్రజలు క్యూ లైన్లలో నిలబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హోటల్స్, హాస్టల్స్ మూతపడ్డాయి, వేలాది మంది ఉపాధి కోల్పోయారని అన్నారు. గల్ఫ్ దేశాలలో కోటి మంది భారతీయులు ఉపాధి పొందుతున్నారని యుద్ధం వల్ల వారి ప్రాణాలు, ఉపాధి ప్రమాదంలో పడ్డాయని అన్నారు. అమెరికాకు భయపడి యుద్ధం పట్ల నోరు మెదపకుండా ఉన్న మోడీ యుద్ధం వల్ల దేశం




కరోనా నాటి పరిస్థితిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ప్రజలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని అన్నారు. ప్రపంచ శాంతి కోసం, యుద్ధాల వలన జరిగే నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు మోడీ విధానాలను ఖండించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారత ప్రజలు సాంప్రదాయంగానే శాంతికాముకులని భారత ప్రభుత్వం శాంతి కోసం కృషి చేయడం కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి ప్రజలు కృషి చేయాలనీ చెప్పారు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు, యుద్ధ విరమణ జరగాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలన్నారు అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశానికి తీరని ద్రోహం చేస్తుందని యువతరం దానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి , జవ్వాజీ విమల , కోడం రమణ , మల్లారపు అరుణ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ , గురిజాల శ్రీధర్ , అన్నల్దాస్ గణేష్ , వివిధ ప్రజాసంఘాల నాయకులు మిట్టపల్లి రాజమల్లు , ఎలిగేటి రాజశేఖర్ , గీస బిక్షపతి , మనోజ్ , సురేష్ , కమలాకర్ , ఆడెపు రజిత , దాసరి రూప , వడ్ల లక్ష్మి , సావన పెల్లి రాములు , గుండు రమేష్ , నర్సింహారెడ్డి , సురేష్ , రామంచ అశోక్ , శ్రీనివాస్ , ప్రభాకర్ , రాజెల్లయ్య , కిషన్ , సుజాత , రమేష్ , లక్ష్మీ రాజం , పోచమల్లు తదితరులు పాల్గొన్నారు

# సీతారాముల కల్యాణానికి ప్రకాష్ గౌడ్ ను ఆహ్వానించిన మధురానగర్ వాసులు

**శంషాబాద్. మార్చ్ 26. నేషనలిస్ట్ వాయిస్.**

మధురానగర్ కాలనీ లో జరిగే సీతారాముల కళ్యాణానికి హాజరుకావాలని కోరుతూ కాలనీవాసులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు . శుక్రవారం శంషాబాద్ పట్టణంలోని మధురానగర్ కాలనీలో పోచమ్మ దేవాలయం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించే సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా కోరుతూ గురువారం ఆయన నివాస గృహంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు . ఆయనను కలిసిన వారిలో కాలనీ ప్రముఖులు తోటరాములు ముదిరాజ్. ఈదుల నరసింహ గౌడ్. చేవెళ్ల ప్రసాద్. మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి. సామ చెన్నారెడ్డి . నామ చంద్రశేఖర్ గుప్తా తదితరులు ఉన్నారు.



# నిరుద్యోగ యువకుడికి జీవనోపాధి కల్పించిన యువజన కాంగ్రెస్ నాయకుడు కోడిగంటి ప్రశాంత్ రెడ్డి

**శంషాబాద్. మార్చి 26. నేషనలిస్ట్ వాయిస్ .**

ఓ నిరుద్యోగ యువకుడికి జీవనోపాధి కోసం అవసరమైన సామాగ్రిని అందజేసి తన ఉదారతను చాటుకున్నాడు యువజన కాంగ్రెస్ నాయకుడు కోడిగంటి ప్రశాంత్ రెడ్డి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని శంషాబాద్ డివిజన్ గొల్లపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే నిరుపేద యువకుడు జీవనోపాధి లేక అల్లాడుతున్నాడు. అతని వెతలు గమనించిన గొల్లపల్లి యువజన కాంగ్రెస్ నాయకుడు కోడిగంటి ప్రశాంత్ రెడ్డి ఆ యువకుడితో మాట్లాడి ఫాస్ట్ ఫుడ్ లో పని చేసిన అనుభవం ఉన్నందున అతనికి స్వయం ఉపాధి కల్పించడానికి ముందుకు వచ్చాడు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన తోపుడు బండిని అందుకు అవసరమైన ఇతర వస్తువులను వంట సామాగ్రిని ఉచితంగా అందజేశారు. అతని కుటుంబం ఇబ్బందులు పడకుండా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడిపించుకుని తన కాలం మీద తాను నిలబడే విధంగా అతడిని ప్రోత్సహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అందజేసిన ఏసీపీ శ్రీకాంత్ గౌడ్

**శంషాబాద్, మార్చి 26: (నేషనలిస్ట్ వాయిస్).**

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ) పోలీస్ స్టేషన్ పరిధిలో కొందరు వ్యక్తులు మొబైల్ ఫోన్ లను పోలీసులు గుర్తించి వాటిని యజమానులకు తిరిగి అందజేశారు. క్రైమ్ టీమ్ ప్రత్యేక చర్యలతో మొత్తం 22 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ. 6.50 లక్షలుగా అంచనా వేశారు. ఈ మొబైల్ ఫోన్లను ఆర్‌జీఐఏ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి తిరిగి అందజేశారు. తమ మొబైల్ ఫోన్లు తిరిగి పొందిన బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సంజీవ్, డీఐ పవన్, ఎస్ఐ కిషన్ జీ తో పాటు క్రైమ్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.




# మరకత శివాలయంలో తెలంగాణ వీరశైవ అర్చక పురోహిత సంక్షేమ సంఘం వారి ఆరుద్రోత్సవ మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం

**శంకర్‌పల్లి: మార్చి 26: (నేషనలిస్ట్ వాయిస్)**

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం తెలంగాణ వీరశైవ అర్చక పురోహిత సంక్షేమ సంఘం వారి ఆరుద్రోత్సవ మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేక కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం శంకరపల్లి మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ దంపతులు పురోహితులకు అన్నదానం నిర్వహించారు. అన్నదానం ఏర్పాటుచేసిన మున్సిపల్ చైర్మన్ దంపతులను పురోహితులు స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఉన్నారు.



# జన్నారం నుంచి జాతీయ దిశక

## -విద్యార్థుల డిజిటల్ ఓటు వికసిత భారత్‌కు నాంది

-డిజిటల్ ఓటుతో చరిత్ర సృష్టించిన స్లేట్

ఎక్స్ లెన్స్ సిబిఎస్ఈపాఠశాల విద్యార్థులు :

-జన్నారం స్లేట్ ఎక్సెన్స్‌లో విజయవంతంగా 'డిజిటల్ మోక్ ఎలక్షన్స్'

-9వ తరగతి విద్యార్థి రాగుల అవినాష్ రూపొందించిన సాఫ్ట్‌వేర్‌తో ఓటింగ్

-ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులకు అవగాహన

**జన్నారం,26 మార్చి( (నేషనలిస్ట్ వాయిస్))**

నేటి ఆధునిక యుగంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటే సాధ్యం కానిది లేదని జన్నారంలోని స్లేట్ ఎక్సెన్స్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు నిరూపించారు. పాఠశాల జన్నారం నుంచి జాతీయ దిశకు: విద్యార్థుల డిజిటల్ ఓటు వికసిత భారత్‌కు నాంది. డిజిటల్ ఓటుతో చరిత్ర సృష్టించినేటి ఆధునిక యుగంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటే సాధ్యం కానిది లేదని జన్నారంలోని స్లేట్ ఎక్సెన్స్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు నిరూపించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన 'డిజిటల్ మోక్ ఎలక్షన్స్' ప్రజాస్వామ్యానికి అద్దం పట్టాయి. 'వికసిత భారత్' లక్ష్యంతో, విద్యార్థుల్లో ఓటు హక్కుపై చైతన్యం కల్పించేందుకు నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమం అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రజాస్వామ్యానికి సాంకేతికత తోడు: ఈ ఎన్నికల ప్రత్యేకత ఏమిటంటే, దీనికి వాడిన వ్యవస్థను 9వ తరగతి చదువుతున్న రాగుల అవినాష్ అనే విద్యార్థి స్వయంగా రూపొందించాడు. నిజమైన ఎన్నికలను తలపించేలా ప్రతి విద్యార్థికి ఒక యూనిక్ ఓటర్ ఐడి మరియు పాస్వర్డ్ కేటాయించారు. వీటిని నమోదు చేసిన తర్వాతే డిజిటల్ పద్ధతిలో ఓటు వేసే సౌకర్యం కల్పించారు. దీనివల్ల ఎన్నికల పారదర్శకత మరియు గోప్యత గురించి విద్యార్థులకు ప్రాక్టికల్‌గా అవగాహన కలిగింది.పాఠశాలను Wisdom, Courage, Harmony, Integrity అనే నాలుగు హౌస్‌లుగా విభజించి, హౌస్ కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్‌తో పాటు Head Boy, Head Girl, Vice Head Boy, Vice Head Girl, Cultural ministers Sports minister లను విద్యార్థులు తమ ఓటు హక్కుతో ఎన్నుకున్నారు. నాయకత్వ లక్షణాలే లక్ష్యం: ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం వికసిత్ భారత్ గా మారాలంటే సాంతికత మరియు ప్రజాస్వామ్య విలువలు రెండు ఒకే వేదిక పైకి రావాలని మా విద్యార్థులు ఈ రెండింటిని అద్భుతంగా ప్రదర్శించారని వారిని అభినందించారు. పుస్తకాల్లోని పాఠాలను క్షేత్రస్థాయిల ప్రయోగాత్మకంగా నేర్పడమే తమ ఉద్దేశమని తెలిపారు. ప్రిన్సిపాల్ శీరీన్ ఖాన్ మాట్లాడుతూ, ఇలాంటి వినూత్న





ప్రయోగాలు విద్యార్థుల్లో నాయకత్వ పటిమను, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రధానోపాధ్యాయురాలు శిరిన్ ఖాన్ ఉపాధ్యాయులు కృష్ణ, జాకీర్, అమల్ స్టేస్ఫీల్డ్ స్లే ,శంకర్, భానుచందర్ ముఖ్య భూమిక పోషించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని, ప్రజాస్వామ్య విలువలను చాటిచెప్పారు. జన్నారం ప్రాంతంలో ఒక పాఠశాల స్థాయిలో ఇలాంటి డిజిటల్ విప్లవం రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# రాజకీయ పార్టీలకు అతీతంగా మార్చి 30న జరిగే అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర చైర్మన్ ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమ సంఘాలలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున హాజరై మార్చి 30న జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు . కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . ఉద్యమకారుల గుర్తింపు కమిటీని వేసి హామీలను నెరవేరుస్తామని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంకా ఎటువంటి కదలిక లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు . గత 8 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమ ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును పదివేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని ఉద్యమ చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , లింగన బోయిన సతీష్ , నేలవెల్లి వెంకటేశ్వర రావు , భూక్య శ్రీనివాస్ నాయక్ , మహిళా జిల్లా అధ్యక్షురాలు రెడ్డే బోయిన వరలక్ష్మి , మీగడ రామారావు , కొట్టే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .







# ఈ నెల 30 వ తేదీన చలో ఇంద్ర పార్క్ నిరసన దీక్షను జయప్రదం చేయండి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 26**

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు చేవెళ్ల డిక్లరేషన్ లో మాదిగలకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని ఈనెల 30వ తారీఖున హైదరాబాదులోని ఇంద్ర పార్క్ దగ్గర నిరసన దీక్షను జయప్రదం చేయాలని గురువారం ఆత్మకూర్ ఎంమండల లో వాల్ రైటింగ్ రాయిస్తూ ఈ జిల్లా నుండి మాదిగలను అధిక సంఖ్యలో పాల్గొని నిరసన దీక్షను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెల్లరమేష్ మాదిగ పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం కూడా పదేండ్ల పరిపాలనలో మాదిగలను ముఖ్యమంత్రి చేస్తాను అని ప్రతి మాదిగ కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తానని మాట తప్ప అలాగే ఈ ప్రభుత్వం కూడా మాట తప్పకుండా మాదిగలను మోసం చేయకుండా చేవెళ్ల డిక్లరేషన్ లో దళిత బందు కాదు అంబేద్కర్ అభయస్థం పేరుతో 12 లక్షల రూపాయలు ఇస్తానని అలాగే ప్రతి దళిత కుటుంబానికి ఉన్నటువంటి అసైన్మెంట్ భూమిని పక్కా పట్టా భూమిగా మార్చి పట్టా పాస్ బుక్ ఇస్తానని చెప్పారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్కు 12 వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేసి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ డిమాండ్ల సాధనకై నెల 30 తారీఖున ఇందిరా పార్కులో జరుగు నిరసన దీక్షను జయప్రదం చేయాలని జిల్లాలోని మాదిగల అందరూ ఐకమత్యంగా తల్లి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వస్తుపుల ఎల్లయ్య బొట్ల అనిల్,మేడి శీను,కొంగర రామచంద్రయ్య, పంది శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 29న టిడిపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26**

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన ఈ నెల 29న తెలుగుదేశంపార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించారు, ఈ సమావేశంలో రామనాథం మాట్లాడుతూ 1982 మార్చి 29న దివంగత నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) తెలుగువారి ఆత్మగౌరవం, పేదలు, రైతుల సంక్షేమం కోసం ఈ పార్టీని స్థాపించారని అనతి కాలంలోనే పార్టీ అధికారంలోకి తెచ్చి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎన్టీఆర్ నాటి నుంచి నేటి చంద్రబాబు దాకా బడుగు బలహీన వర్గాల ప్రజలను అభివృద్ధి పరిచిన పార్టీ అని గుర్తు చేశారు, అనంతరం ఖమ్మం పార్లమెంట్ పరిదిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించనున్న కార్యక్రమాలపై అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు, ఆయా నాయకులతో చర్చించి జెండా పండుగను కన్నుల పండుగగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, చింతనిప్పు నాగేశ్వరరావు, కన్నేటి పృథ్వి, నాగండ్ల లక్ష్మణ్, గుండెపిన్ని నాగేశ్వరరావు, , రవీందర్, కర్నాటి సీతారాములు, మురళి, బోడేపూడి రవి, కృష్ణమాచారి, యల్లంకి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




# హనుమాన్ దేవాలయ నిర్మాణంలో చేయూతనిచ్చిన షేక్ మాబ్ భాషను సన్మానించిన బండి గోపాల్ యాదవ్

## మతసామరస్యాన్ని చాటిన భాష

**శంషాబాద్. మార్చి 26. (నేషనలిస్ట్ వాయిస్).**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని శంషాబాద్ ఇంద్ర రెడ్డి కాలనీ లో స్థానిక మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ పునర్నిర్మించిన హనుమాన్ దేవాలయం నిర్మాణంలో స్థానిక వ్యాపారి ఎస్ఎం భాష తనవంతు సహకారం అందించినందుకు ఆయనను గురువారం హనుమాన్ దేవాలయంలో శాలువా పూలమాలలతో సన్మానించారు. కర్నూలు జిల్లా ఆదోని ప్రాంతానికి చెందిన గ్రానైట్ వ్యాపారి ఎస్ఎం భాష అతని కుమారుడు షేక్ షావలి దాదాపు మూడు నాలుగు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దేవాలయ నిర్మాణంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్రానైట్ కు దాదాపు ఏడు లక్షల రూపాయల వ్యయశీ అయింది. ఈ మొత్తంలో సగం వ్యయాన్ని షేక్ ముబాష అతని కుమారుడు షేక్ షావలి భరించారు . ముస్లిం అయినప్పటికీ హిందూ దేవాలయంలో అందులో హనుమాన్ దేవాలయ నిర్మాణానికి చేయూతనిచ్చిన ఆయనకు ఆలయ నిర్మాత బండి గోపాల్ యాదవ్ గురువారం ఆలయంలో ఘనంగా సన్మానించారు. శాలువా పూలమాలలతో సన్మానించి పూజారి ఆయన తలపై అక్షింతలు వేసి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా షేక్ ముబాష మాట్లాడుతూ దాదాపు 25 సంవత్సరాల క్రితం తాను ఆదోని నుండి పొట్ట చేత పట్టుకొని వచ్చానని శంషాబాద్ లో తనకు మంచి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు . స్థానిక ప్రజల సహకారంతో అంచలంచలుగా ఎదిగి రోజువారి కూలిగా పని చేసిన తాను గ్రానైట్ వ్యాపారంలో అడుగుపెట్టి షోరూంను ప్రారంభించినట్లు తెలిపారు. ఆదోని గ్రామంలో తాను ఉన్నప్పుడు జీవనోపాధి లేక గ్రామంలో హనుమాన్ దేవాలయశీ వద్ద ప్రసాదం తిని బ్రతికిన రోజులు ఉన్నాయని తెలిపారు . కుల మతాలతో తనకు సంబంధం లేదని మానవత్వాన్ని తాను విశ్వసిస్తానని అన్నారు. కుల మతాలకు అతీతంగా సమాజంలో అందరితో కలిసిమెలిసి జీవించడమే ఉత్తమ మార్గం అని ఎస్ ఎం భాష అన్నారు. భాష ఉదారమైన మనసుతో దేవాలయ నిర్మాణంలో పాలుపంచుకోవడం ఎంతో ఆహ్వానించదగ్గ విషయమని బండి గోపాల్ యాదవ్ తెలిపారు . గొప్ప మనసు ఉన్న ఇలాంటి వ్యక్తులను ప్రతి ఒక్కరు అభినందించాలని సూచించారు.



# 27వ వార్డులో 100% ఇంటి పన్ను వసూళ్లు

**(నేషనలిస్ట్ వాయిస్)జిల్లా ప్రతినిధి మార్చి 26**

ఈ సందర్భంగా గౌరవ వార్డు కౌన్సిల్ సభ్యులు శ్రీమతి కాసర్ల పద్మ ని, వార్డు ఆఫీసర్ శ్రీ రంగరాజు ని మరియు బిల్ కలెక్టర్ శ్రీ నరేష్ ని గౌరవ సిరిసిల్ల పురపాలక సంఘం చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి మరియు కమిషనర్ శ్రీ ఎండి ఖాదిర్ ఫాషా సత్కరించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మరియు కమిషనర్ మాట్లాడుతూ,27వ వార్డ్ ప్రజల సహకారం మరియు మున్సిపల్ సిబ్బంది కృషితో ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు. ఇతర వార్డులు కూడా ఇదే విధంగా పన్నుల వసూళ్లలో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి.ఈ శ్రీమతి వాణి, రెవెన్యూ ఆఫీసర్ రామ్మోహన్ రాయ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ సాయి కృష్ణ మరియు ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీరామనవమి ఉత్సవాలకు 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఎస్పీ మహేష్ బి. గితే

**(నేషనలిస్ట్ వాయిస్)జిల్లా ప్రతినిధి మార్చి 26**



శుక్రవారం రోజున (27 తేదీ) వేములవాడ రాజన్న క్షేత్రంలో జరిగే సీతారాముల కళ్యాణోత్సవంతో పాటు జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈసందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రాముల వారి కళ్యాణం సందర్భంగా వేములవాడ రాజన్న క్షేత్రానికి భారీగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని , ఇన్‌చార్జ్ అధికారులు తమ క్రింది సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి,ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఎస్పీ సూచించారు. ఈనెల 28వ తేదీ శనివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ రాజీ పడదగిన కేసులను గుర్తించాలని సూచించారు.అలాగే, సంబంధిత కక్షిదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి, పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకునేలా ప్రోత్సహిస్తూ రాజీ కుదిరే విధంగా చైతన్యం కల్పించాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి,శ్రీనివాస్,సి.ఐ లు శ్రీనివాస్, వీరప్రసాద్, మొగిలి,ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ షెడ్యూల్

**(నేషనలిస్ట్ వాయిస్)జిల్లా ప్రతినిధి మార్చి 26**



ఉదయం 10.30 గంటలకు ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో హనుమాన్ లయంలో (మూడు గుళ్ళు) శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొంటారు. ఉదయం 11.30 గంటలకు చిన్నబోనాలలో సీతరామచంద్ర ఆలయంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొంటారు.మధ్యాహ్నం 12 గంటలకు సిరిసిల్ల పట్టణంలోని పోస్ట్ ఆఫీసు వద్ద సీతరామ ఆలయంలో పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం సిరిసిల్ల పట్టణంలో 1 గంటలకు పలు శుభకార్యాలకు హాజరై పలువురిని పరామర్శిస్తారు.

మన నేషనలిస్ట్ వాయిస్
RNI : TGTEL/25/A4284
తెలుగు దిన పత్రిక



# సీతారాముల కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన ఆత్రం సుగుణక్క

జన్నారం 26 మార్చి (నేషనలిస్ట్ వాయిస్ )







ఆసిఫాబాద్ పట్టణంలోని జన్కాపూర్ శ్రీ కోదండ రామాలయంలో ఈనెల 27న నిర్వహించనున్న సీతారాముల వారి కల్యాణ మహోత్సవానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పరిశీలించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులతో కలిసి కార్యక్రమ స్థలాన్ని సందర్శించి, జరుగుతున్న ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో చర్చించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండ భారతి,కార్తీక్, వినోద్, నాయకులు జావిద్, తారిక్ బాయ్,ఆసిఫ్, చందు, భీం రావ్, శైలు, సాయి, రాము,తాజ్,తదితరులు పాల్గొన్నారు.

# ఐటిసి కాంట్రాక్టర్ ప్రముఖ వ్యాపారవేత్త పాకాల దుర్గాప్రసాద్ దంపతులు

భద్రాచలం మండల ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు. తెలిపారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 26.



భద్రాచలం మండల ప్రజలందరికీ శ్రీరామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన పాకాల దుర్గాప్రసాద్ దంపతులు భద్రాచలం వస్తున్న భక్తులకు సీతారాముల అనుగ్రహంతో ఈ నవమి మీ ఇళ్లల్లో సుఖసంతోషాలు, భోగ భాగ్యాలు అష్టైశ్వర్యాలు, నిండు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.రాములవారి కళ్యాణోత్సవంతో శ్రీ రామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ సందర్బంగా శ్రీరాముని ఆదర్శాలు,ధర్మం,కరుణను అనుసరిస్తూ సమాజంలో శాంతి, సమగ్రతను పెంపొందించాలని పాకాల దుర్గాప్రసాద్ దంపతులు ఆకాంక్షించారు.

# కేటీపీఎస్ కాంట్రాక్టర్ నాగరాజు దంపతులు

కొత్తగూడెం పాల్వంచ ప్రజలకు కేటీపీఎస్ యాజమాన్యం మరియు ఎంప్లాయిస్ కి శ్రీరామ నవమి శుభాకాంక్షలు. తెలిపారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 26.



కొత్తగూడెం జిల్లా ప్రజలందరికీ శ్రీరామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాగరాజు దంపతులు భద్రాచలం వస్తున్న భక్తులకు సీతారాముల అనుగ్రహంతో ఈ నవమి మీ ఇళ్లల్లో సుఖసంతోషాలు, భోగ భాగ్యాలు అష్టైశ్వర్యాలు,నిండు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.రాములవారి కళ్యాణోత్సవంతో శ్రీ రామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ సందర్బంగా శ్రీరాముని ఆదర్శాలు,ధర్మం,కరుణను అనుసరిస్తూ సమాజంలో శాంతి, సమగ్రతను పెంపొందించాలని నాగరాజు దంపతులు ఆకాంక్షించారు.

# ఎంపీపీ ఎస్ అక్క పెల్లి పాఠశాలల వార్షికోత్సవం

జన్నాల 26 మార్చి (నేషనలిస్ట్ వాయిస్ )

ఎంపీపీఎస్ అక్క పెల్లిగూడ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించడంలో ముందున్నది. గురుకులంలో 22 మంది విద్యార్థులు సీట్లు సాధించడం చాలా గొప్ప విషయం అని, ఈ సందర్భంగా సీట్లు పొందిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య గురువారం సన్మానించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయలు జాజాల శ్రీనివాస్ ను ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చేసిన వందేమాతరం ఫౌండేషన్ సీఈఓ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్ది సమాజానికి విలువలు పెంచే విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఈ పాఠశాల ముందుందని, ప్రభుత్వ బడులను బ్రతికించాలని విద్యార్థుల తల్లిదండ్రులను గ్రామ ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో పొన్కల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ జన్నారం సర్పంచ్ అజ్మీరా కళావతి నందు నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి వచ్చిన ఎం భరత్ ఎస్ ఓ టి , చౌదరివిజయలక్ష్మిమండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజఫర్ అలీ, సభాధ్యక్షులు మండల విద్యాధికారి ఎన్ విజయ్ కుమార్ , పాఠశాల సిబ్బంది మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.





# ప్రజా వ్యతిరేక పనులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయదు: వొడితల ప్రణవ్ స్పష్టీకరణ

## హుజురాబాద్ డంపింగ్ యార్డ్ సమస్యపై సీఎం దృష్టికి తీసుకెళ్తామని హామీ

## అఖిలపక్షం చేపట్టిన నిరసన దీక్షలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి సంఘీభావం

హుజురాబాద్ మార్చి 26 నేషనలిస్ట్ వాయిస్





ప్రజలకు హాని కలిగించే ఏ పనిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేయబోరని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ స్పష్టం చేశారు. హుజురాబాద్ శివారులోని సిర్సపల్లిలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరుగుతున్న నిరసన దీక్షలకు ఆయన గురువారం సంఘీభావం ప్రకటించారు. హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరానికి చేరుకున్న ప్రణవ్, కాసేపు దీక్షా స్థలిలో కూర్చుని నాయకుల సమస్యలను విన్నారు.

**ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ ఈ క్రింది కీలక అంశాలను వివరించారు:**

ప్రభుత్వ పెద్దల దృష్టికి సమస్య:డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల తలెత్తే పర్యావరణ మరియు ఆరోగ్య సమస్యలను ఇప్పటికే సంబంధిత మంత్రులు మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఆయన తెలిపారు. ఇతర మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుండి వచ్చే చెత్త వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయన్న విషయాన్ని ప్రభుత్వానికి వివరించామని చెప్పారు. హుజురాబాద్ డంపింగ్ యార్డ్ వద్దని, జనవాసాలు లేని చోట దీనిని నిర్మించుకోవాలని అధికారులకు సూచించామన్నారు.ముఖ్యమంత్రితో భేటీ:హుజురాబాద్ ప్రజల భవిష్యత్తు కోసం, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని వ్యక్తిగతంగా కలవనున్నట్లు ప్రణవ్ వెల్లడించారు. ప్రజలకు హాని చేసే ఏ పనిని అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒప్పుకోదని ఆయన భరోసా ఇచ్చారు.గత పాలకుల వైఫల్యం:ఈ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన 2022లోనే జరిగిందని, అప్పుడే అప్పటి నాయకులు దీనిని అడ్డుకొని ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని ఆయన విమర్శించారు. ఏదేమైనా పార్టీలకు అతీతంగా, హుజురాబాద్ భవిష్యత్ కోసం అందరం కలిసి సామరస్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముగింపు:ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రోంటల సుహాసిని, వివిధ వార్డుల కౌన్సిలర్లు, గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అఖిలపక్ష నాయకులు వొడితల ప్రణవ్ వారధిగా ఉండి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

# డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలి: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్

## హన్మకొండ, కరీంనగర్ చెత్తను హుజురాబాద్‌కు తరలించడంపై ప్రజల ఆగ్రహం

హుజురాబాద్ మార్చి 26 నేషనలిస్ట్ వాయిస్

హుజురాబాద్ నియోజకవర్గంలోని సిర్సపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై స్థానిక ప్రజలు మరియు ప్రజాప్రతినిధులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఈ నిర్ణయం స్థానిక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇతర జిల్లాలైన హన్మకొండ మరియు కరీంనగర్ నుండి చెత్తను తీసుకువచ్చి హుజురాబాద్‌లో వేయడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల కలిగే నష్టాలను ఆయన ఈ క్రింది విధంగా వివరించారు:

**డంపింగ్ యార్డ్ వల్ల కలిగే ప్రమాదాలు:**

1. పర్యావరణ విధ్వంసం: భారీ ఎత్తున చెత్తను తరలించడం వల్ల స్థానిక పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుంది.
2. వ్యవసాయంపై ప్రభావం: చుట్టుపక్కల ఉన్న సారవంతమైన వ్యవసాయ భూములు సాగుకు పనికిరాకుండా పోతాయి.
3. జల కాలుష్యం: చెత్తలోని రసాయనాలు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు విషతుల్యం అవుతాయి. దీనివల్ల రాబోయే తరాలకు తాగునీరు కూడా కరువయ్యే ప్రమాదం ఉంది. 4. ఆరోగ్య సమస్యలు: డంపింగ్ యార్డ్ నుండి వెలువడే దుర్వాసన, విషవాయువుల వల్ల స్థానికులు తీవ్రమైన శ్వాసకోశ మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది.

**ముఖ్యమంత్రికి విజ్ఞప్తి -**

**పార్టీలతీతంగా వ్యతిరేకత**

ఈ ప్రతిపాదనను నియోజకవర్గ ప్రజలు, అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. హుజురాబాద్ ప్రాంతాన్ని డస్ట్ బిన్‌లా మార్చవద్దని, ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన ముఖ్యమంత్రి గారిని కోరారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. రోడ్ల మరమ్మతులపై విన్నపం డంపింగ్ యార్డ్ సమస్యతో పాటు, నియోజకవర్గంలోని కందుగుల నుండి కనుకుల గిద్ద మీదుగా జూపాక వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా తయారైందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రోడ్డు గుంతలమయమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ రహదారికి యుద్ధ



ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# త్రివేణి పాఠశాలలో అంబరాన్నంటిన శ్రీరామనవమి ఉత్సవాలు

ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26

శ్రీరామనవమి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలను విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది అందరూ కలిసి విద్యార్థిని విద్యార్థుల చేత శ్రీ సీతారామచంద్ర స్వామి వారి మూర్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు వడపప్పు పానకం పులిహోరలు విద్యార్థిని విద్యార్థులకు పంచడం జరిగింది ఈ సందర్భంగా డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో శ్రీరామచంద్రుడు మర్యాద పురుషోత్తముడని రామచంద్రుని నుండి మర్యాద మరియు సాత్వికమైన జీవనము పితృవాక్య పరిపాలన మొదలైన ఉత్తమ లక్షణాలను విద్యార్థులు అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శ్రీరాముడు ప్రపంచానికి ఆదర్శ పురుషుడని ఆ పురుషోత్తముని జీవనము మానవాళికి నిత్యము ఆచరణీయమని ఆ విధంగా విద్యార్థిని విద్యార్థులు శ్రీరాముని యొక్క జీవితం నుంచి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.











# శంషాబాద్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడిగా కొలను ప్రదీప్ రెడ్డి

## నియామక పత్రం అందజేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్తీక్ రెడ్డి

శంషాబాద్. మార్చ్ 26. నేషనలిస్ట్ వాయిస్



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 118 వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా శంషాబాద్ కాపు గడ్డకు చెందిన కోలన్ ప్రదీప్ రెడ్డి నియమితులయ్యారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్తీక్ రెడ్డి ఆయనకు గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, శంషాబాద్ డివిజన్ లో పార్టీ పటిష్టం కోసం కోలన్ ప్రదీప్ రెడ్డి కృషి చేస్తారని నమ్మకం ఉన్నదని తెలిపారు. పార్టీ కార్యకర్తలను ఏకతాటి పైకి తీసుకువచ్చి ప్రజ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండాలిని ఆమె సూచించారు. బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. యువ నాయకత్వంతో పార్టీ మరింత బలపడుతూ ప్రజలకు చేరువవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కోలన్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ "నా పై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన సబిత ఇంద్రారెడ్డి. కార్తీక్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు . పార్టీ బలోపేతానికి, ప్రజలకు సేవ చేయడానికి నా వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ ఏనుగు మురలీధర్ రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మశీచర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ . దేవరంపల్లి బుచ్చిరెడ్డి, కె,శ్రీనివాస్, చిన్నగండురాజేందర్, సలివేంద్రి వెంకట్ రెడ్డి, బైరమోని దీప మల్లేష్, కూచిరెడ్డి చక్రధర్ రెడ్డి, కూచిరెడ్డి శంకర్ రెడ్డి. మడపతి నరేందర్,హన్మంత్ ముదిరాజ్, యుగేందర్ రెడ్డి ( చిన్న ) .గుంటి చరణ్, పెద్దగండు పవిత్ర సాగర్,రఘు రెడ్డి,టీ గౌస్ పాషా, బాత్కు మహేష్ యాదవ్, షేక్ మహమూద్,ఉదయ్ కిరణ్,కత్తుల ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.



# జన్నారం ను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

## - జన్నారం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్.

**జన్నారం 26 మార్చి (నేషనలిస్ట్ వాయిస్)**

మంచిర్యాల జిల్లాలో ని జన్నారం మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని జన్నారం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షుడు గవ్వల శ్రీనివాస్ శ్రీకాంత్ కోరారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయననాయకులతో కలిసి మాట్లాడుతూ టైగర్ జోన్ ఏర్పడకముందు అన్ని రంగాలలో ముందుకు వెళుతున్న సమయంలో కవ్వాల్ టైగర్ జోన్ ఏర్పడి అన్ని రంగాలలో వెనకబడి పోయిందని,జన్నారం మండలంలో ఉన్న యువత ఉపాధి లేక పొట్ట చేత పట్టుకొని ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారని, బారి వాహనాలకు 24 గంటల రవాణా కోసం అనుమతులు లేవనీ,ఉన్న వాటికి పరిమితులు ఉన్నాయనీ,వ్యాపారం వెనుకబడిపోయిందని, గ్రామాలలో సరియైన రోడ్ల సౌకర్యం లేదని, ఇండ్లు కట్టుకుందామన్న ఇసుక దొరకడం లేదని, వాగులపై కలువట్లు,బిర్జీలు లేవనీ,ఉన్నత విద్య సంస్థలు లేవనీ,పరిశ్రమలు ఏర్పాటు చేయలేదని, భవిష్యత్ లో జన్నారం మండలం ఇక్కడి నుండి లేపేసిన ఆచార్యపోవాల్సిన అవసరం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసమే మనకు జన్నారం అసెంబ్లీ నియోజకవర్గం కావలసిన అవసరం ఎంతైన ఉందనీ, గతంలో లక్షెట్టిపేట్ నియోజకవర్గంలో ఉండేదనీ,ప్రస్తుతం ఖానాపూర్ నియోజకవర్గం లో ఉండడంతోనాలుగు జిల్లాలకు కేంద్రమైన జన్నారం మాత్రం అభివృద్ధి కావడం లేదు కాబట్టి జన్నారం నియోజకవర్గ ఏర్పాటు చేసే వరకు జన్నారం మండలంలో ఉన్న 29 గ్రామ పంచాయతీలలో పాదయాత్రలతో పాటు గ్రామపంచాయతీలో తీర్మానాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, అదేవిధంగా లక్షెట్టిపేట నుండి జన్నారం వరకు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని, దశలవారీగా జన్నారం అసెంబ్లీ నియోజకవర్గం సాదించే వరకు ఉద్యమాలకు సిద్ధం కావాలని గవ్వల శ్రీకాంత్ అన్నారు. నేడు శుక్రవారంఉదయం 10:30 గంటలకు జన్నారం మండల కేంద్రంలో గల ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం



ఏర్పాటు చేయడం జరుగుతుందనిఈ సమావేశానికి చర్చించడానికి పార్టీలకతీతంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు, విద్యార్థులు,యువకులు, మహిళలు,కార్మికులు,రైతులు కూలీలు, రాజకీయ పార్టీల నాయకులు,ప్రతి ఒక్కరు పాల్గొని భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించడానికిజయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనికారం అశోక్, సర్పంచుల పోరం మండల ప్రధాన కార్యదర్శి పవర్ దినేష్ కుమార్, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొంతల లక్ష్మణ్,వివిధ గ్రామాల సర్పంచులు లకవత్ సక్రూ నాయక్, వాసాల నరేష్,ఉద్యమ నాయకులు కొండపల్లి మహేష్,సయ్యద్ రిజ్వాన్, సీపీఎం మండల కార్యదర్శి కొండగుర్ల లింగన్న, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ తాటి అనిత తిరుమలేష్ దంపతులు లక్ష్మీదేవి పల్లి మండల ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 26.**

లక్ష్మీదేవి పల్లి మండల ప్రజలందరికీ శ్రీరామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన తాటి అనిత తిరుమలేష్ దంపతులు సీతారాముల అనుగ్రహంతో ఈ నవమి మీ ఇళ్లల్లో సుఖసంతోషాలు, భోగ భాగ్యాలు అష్టైశ్వర్యాలు,నిండు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.రాములవారి కళ్యాణోత్సవంతో శ్రీ రామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.ఈ సందర్భంగా శ్రీరాముని ఆదర్శాలు,ధర్మం,కరుణను అనుసరిస్తూ సమాజంలో శాంతి, సమగ్రతను పెంపొందించాలని అనిత తిరుమలేష్ దంపతులు ఆకాంక్షించారు.



## గ్రామసభలో ఉద్రిక్తత: పంచాయతీ కార్యదర్శి తీరుపై మాజీ సర్పంచ్‌ల నిరసన టెంట్లు, కుర్చీల ఏర్పాటుపై వివాదం

### - నేలపై కూర్చుని నిరసన తెలిపిన నాయకులు

**హుజూరాబాద్ మార్చి 26 నేషనలిస్ట్ వాయిస్**

హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లె గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామ సమస్యల చర్చ కోసం ఏర్పాటు చేసిన ఈ సభలో అధికారుల నిర్లక్ష్యపు తీరుపై స్థానిక నాయకులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వివరాల్లోకి వెళ్తే**

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామసభకు వచ్చే ప్రజల సౌకర్యార్థం టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్‌లు మూగల రాజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శిని కోరారు. అయితే కార్యదర్శి ఇందుకు నిరాకరిస్తూ బాధ్యతారహితంగా సమాధానం చెప్పడంతో వివాదం మొదలైంది. అధికారుల తీరుకు నిరసనగా మాజీ సర్పంచ్‌లు తమ మద్దతుదారులతో కలిసి సభా ప్రాంగణంలోనే నేలపై కూర్చుని ధర్నా చేపట్టారు. ఈ క్రమంలో కార్యదర్శి తీరుపై ప్రజలు మండిపడటంతో కొంతసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. అనంతరం ఇతర అధికారులు జోక్యం చేసుకుని, తక్షణమే అవసరమైన ఏర్పాట్లు చేయడంతో ఉద్రిక్తత సమసిపోయి సభ కొనసాగింది.సభలో ప్రస్తావించిన ప్రధాన సమస్యలు:గ్రామసభ ప్రారంభమైన తర్వాత గ్రామస్తులు తమ సామాజిక మరియు మౌలిక వసతుల సమస్యలను అధికారుల ముందు ఉంచారు. ముఖ్యంగా: 1. గ్రామంలోని రహదారి హద్దులను వెంటనే గుర్తించాలని డిమాండ్ చేశారు. 2. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని కోరారు. 3. వీధి దీపాల ఏర్పాటు, మురుగు కాలువల శుభ్రత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. 4. ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మించాలని విన్నవించారు. పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో ప్రస్తుత సర్పంచ్ కత్తుల రాజు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సర్పంచ్ ఈ సందర్భంగా కోరారు.



## తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ఇబ్రహీంపట్నం, 26 మర్చి నేషనలిస్ట్ వాయిస్**


రంగారెడ్డి జిల్లా, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికలు గురువారం ఘనంగా నిర్వహించబడగా, అన్ని పదవులకు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా కోరే సాయిరాం నియమితులయ్యారు. సంస్థ సాంస్కృతిక సారథి అధ్యక్షులుగా బుల్లెట్ వెంకన్న,మహిళా అధ్యక్షురాలిగా కూరాకుల భారతక్క బాధ్యతలు స్వీకరించారు. సలహాదారుగా తెల్లగా మల్ల లింగయ్య నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సింగర్ బోయిన లింగన్న ఎంపిక కాగా, సహాయ కార్యదర్శులుగా రామసాని పుల్లయ్య, పూలక్క, భూతం రవి, పెరమండ్ల సంజీవ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బట్టు లింగం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుల నియామకం కూడా ఏకగ్రీవంగా పూర్తయింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ అమరవీరుల ఆశయాలను సాధించేందుకు సమితి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంస్థను మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గురు కృష్ణ విజయం

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26, పినపాక ప్రతినిధి.**

మణుగూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గురు కృష్ణ, జాడి చొక్కా రావు, చిత్రా శ్రీనివాస్ పోటీ పడగా గురు కృష్ణ విజయం సాధించారు అలాగే అసోసియేషన్ ఎన్నికల్లో ఉపాధ్యక్షురాలుగా పోటీ చేసిన సావిత్రి గెలుపొందారు, జనరల్ సెక్రటరీగా పోటీ చేసిన కామసాని మధుసూదన్ గెలుపొందారు. అలాగే గురు కృష్ణ మాట్లాడుతూ సమస్యల





పరిష్కారానికి సంక్షేమానికి, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే అసోసియేషన్ ఎన్నికల్లో నా మీద నమ్మకం ఉంచి నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## ఆరుట్ల గ్రామభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం మరువలేనిది

### - ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ సర్వంచ్ అనంగల్ల యాదయ్య.

### - ఆరుట్ల గ్రామానికి తాజాగా రూ.90 లక్షల నిధులు మంజూరు

**ఇబ్రహీంపట్నం, 26 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఆరుట్ల గ్రామాభివృద్ధికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారం మరువలేనిదని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ఆరుట్ల మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్యలు అన్నారు. గురువారం రోజున ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షులు నూకం బాలరాజు ఆధ్వర్యంలో గ్రామానికి మంజూరైన సీసీ రోడ్లను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవతో హెచ్ ఎం డి ఏ. నిధులతో ఆరుట్ల గ్రామానికి తాజాగా రూ. 90 లక్షల నిధులు సీసీ రోడ్ల కొరకు మంజూరు అయ్యాయని అన్నారు. ఆరుట్ల గ్రామానికి ఎమ్మెల్యే అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నారని రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్లకు డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల కొరకు మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండి ఇమ్రాన్ అనంగల్ల జగన్నాదం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య మార సురేష్ అంతటి రాజుగౌడ్ వెదిరే రమణారెడ్డి దాసరమోని రమేష్ చెరుకు నర్సింహా బుట్టి కృష్ణ కంబాలపల్లి బుగ్గరాములు మార లక్ష్మణ్ ఎన్నిదుల సురేష్ పొలామోని అనిల్ రాజు నూకం మల్లేష్ బుట్టి జంగయ్య జిలమోని శ్రీనివాస్ ఆర్ల శ్రీకాంత్ దాసరమోని అశోక్ ఎండి గాలెబ్ భాస్కర్ రైనా ఆడెపు మధు నూకం శేఖర్ బుస్సు రాజు తదితరులు పాల్గొన్నారు.



## కొండ సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు

**వరంగల్ (నేషనలిస్ట్ వాయిస్)మార్చి 26.**

వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. మరియు మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు గార్ల కూతురు కొండ సుస్మిత పటేల్ జన్మదిన వేడుకలను వరంగల్ నగరం పోచం మైదాన్ జంక్షన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరము మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బేడిద. వీరన్న. 37వ డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య యాదవ్. 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్. మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ సంగారబోయిన చందర్. స్వయంభు లింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ బంగారు శ్రీనివాస్. 37వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మైదాన్ లత. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్థం రాంబాబు సీరబోయిన కిరణ్. నలిగంటి చంటి చుక్క రాజు. దేవరాజు బుక్కు బీర్. ఎండి బోలేష్. ఒత్తిరి రాంబాబు. బరిగల శ్రీనివాస్ బరిగల సతీష్. కొప్పుల శ్రీను వడ్డేచందర్. రంగు రాజు. సి రాబోయిన సారంగపాణి. కృష్ణ సుధాకర్ శివ తదితరులు పాల్గొన్నారు.




## బోనకల్ లో ఆరోగ్య యాత్ర నిర్వహించిన డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26**

చిరునోముల గ్రామంలో డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో "శ్రీరక్ష ఆరోగ్య యాత్ర" నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు ఉచితంగా కిడ్నీ, లివర్ మరియు రక్త పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి చంద్రకళ మరియు ఉపసర్పంచ్ పాల్గొని, ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు వైద్య బృందం పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.





# పెద్దపల్లి జిల్లా ఉపాధ్యాయుడికి తెలంగాణ సేవారత్న పురస్కారం

**పెద్దపల్లి జిల్లా, మార్చి 26, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**


పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన "తెలంగాణ సేవారత్న జాతీయ అవార్డు" లభించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం జరిగిన వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ 33వ వార్షికోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ఆయన స్వీకరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక, అవార్డు పత్రాన్ని అందజేసి సత్కరించారు. విద్యా, సాహిత్య, సామాజిక రంగాల్లో ఈర్ల సమ్మయ్య చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధి, పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించడం, సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాల్లో ఆయన చూపిన అంకితభావాన్ని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో గౌరవాలు అందుకోవాలని ఆకాంక్షించారు. విద్యారంగంలో ఈర్ల సమ్మయ్య వినూత్న కార్యక్రమాలు చేపడుతూ పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. తన సేవల కాలంలో పనిచేసిన పాఠశాలల్లో డ్రాపవుట్స్ సమస్యను తగ్గించి, మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను తిరిగి బడికి చేర్పించారు. ఆడపిల్లల విద్యాభ్యాసంపై ప్రత్యేక దృష్టి సారించి వారిని కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలల్లో చేర్పించేలా కృషి చేస్తున్నారు. అదనపు తరగతులు, ప్రత్యేక శిక్షణల ద్వారా విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధం చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధింపజేస్తున్నారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం, దాతల సహకారంతో పాటు స్వంతంగా కూడా నిధులు ఖర్చు చేస్తూ మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలను పెంపొందిస్తూ సమగ్ర వికాసానికి కృషి చేస్తున్నారు. గ్రామాల్లో పెద్దలను చైతన్యపరచి ఓపెన్ స్కూల్ విధానంలో చదువు కొనసాగించేలా ప్రోత్సహిస్తున్నారు. సాహిత్యరంగంలో కూడా ఈర్ల సమ్మయ్య విశేష సేవలందిస్తున్నారు. 'మధురిమలు' అనే లఘు కవితా ప్రక్రియను ప్రారంభించి తెలుగు రచయితలు, కవులను ఒక వేదికపైకి తీసుకువచ్చారు. మేఘనా సాహితీ కళావేదిక ద్వారా కవులకు పురస్కారాలు అందజేస్తూ సాహిత్య అభివృద్ధికి తోడ్పడుతున్నారు. 'బాల వికాస



తరంగిణి' ద్వారా బాలసాహిత్యానికి విస్తృత ప్రచారం కల్పిస్తూ బాల కవులను ప్రోత్సహిస్తున్నారు. సామాజిక సేవల్లోనూ ఆయన ముందంజలో ఉన్నారు. పేదలు, నిరాశ్రయులకు సహాయం చేయడం, తలసేమియా బాధితులకు పౌష్టికాహారం అందించడం, కరోనా కాలంలో అవసరమైన వస్తువులు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందించి వారి విద్యాభ్యాసానికి చేయూతనిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి అర్హులకు ప్రయోజనాలు అందేలా సహకరిస్తున్నారు. ఈ అవార్డు లభించడం పట్ల ఈర్ల సమ్మయ్య ఆనందం వ్యక్తం చేస్తూ, తన సేవలను గుర్తించిన వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## పూణెం శ్రీనివాస్ నాగమణి దంపతులు లక్ష్మీదేవి పల్లి మండల ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 26.**



లక్ష్మీదేవి పల్లి మండల ప్రజలందరికీ శ్రీరామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెం శ్రీనివాస్ నాగమణి దంపతులు సీతారాముల అనుగ్రహంతో ఈ నవమి మీ ఇళ్లల్లో సుఖసంతోషాలు, భోగ భాగ్యాలు అష్టైశ్వర్యాలు,నిండు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాములవారి కళ్యాణోత్సవంతో శ్రీ రామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా శ్రీరాముని ఆదర్శాలు,ధర్మం,కరుణను అనుసరిస్తూ సమాజంలో శాంతి, సమగ్రతను పెంపొందించాలని శ్రీనివాస్ నాగమణి దంపతులు ఆకాంక్షించారు.

## విద్య అర్హతల ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలి

- టీవిఎఈజేఏసీ మేడ్చల్ కో చైర్మన్ గుడెల్లీ మధు డిమాండ్
- టీవిఎఈజేఏసీ ఆధ్వర్యంలో ఎస్పీడీసీఎల్ కార్యాలయాల ముందు నిరసన

**కుత్బుల్లాపూర్ , మార్చి26, ((నేషనలిస్ట్ వాయిస్)):**

విద్య అర్హతల ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ కో చైర్మన్ గూడెల్లి మధు డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో(టీవిఎఈజేఏసీ) ఎస్పీడీసీఎల్ పరిధిలోని అన్ని డివిజన్ కార్యాలయాల ఎదుట విద్యుత్ ఆర్టిజన్,అన్ మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యల సాధనకోసం ధర్నా నిరసన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్య అర్హతల ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలని, ఆర్టిజన్లకు ఎపిఎస్ఈబి సర్వీస్ రూల్స్(అంటే ప్రస్తుతం ఉన్న ఓ అండ్ ఎమ్ సర్వీస్ రూల్స్ )అమలు చేయాలని, టిజిఎస్పిడిసిఎల్, టీజి ఎస్పిడిసిఎల్ లలో అన్ మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా విలీనం చేసుకోవాలని కోరారు. విద్యుత్ సంస్థలో 04డిసెంబర్2016 కంటే ముందు అన్నీ అర్హతలు ఉండి పనిచేస్తూ ఇప్పటికీ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా కొనసాగుతున్న వారిని ఆర్టిజన్ గా గుర్తించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జిఓ నెంబర్11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని, 2026 పీ ఆర్ సీ -వేతన సవరణ అమలు చేయాలని పేర్కొన్నారు.




## డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలి

కందుగుల ఉపసర్పంచ్ మండ సతీష్ డిమాండ్

పది గ్రామాల ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం

**హుజురాబాద్ మార్చి 26 నేషనలిస్ట్ వాయిస్**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ మరియు విద్యుత్ ఉత్పత్తి కర్మాగార ఏర్పాటు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కందుగుల గ్రామ ఉపసర్పంచ్ మండ సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని కోరుతూ గత మూడు రోజులుగా కొనసాగుతున్న నిరసన దీక్షలకు ఆయన తన పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం మండ సతీష్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు వల్ల కలిగే తీవ్రమైన పరిణామాలను వివరించారు:ప్రజారోగ్యానికి పెను ప్రమాదం: సిర్సపల్లిలో ఏర్పాటు చేయబోయే ఈ డంపింగ్ యార్డ్ వల్ల కేవలం ఆ గ్రామానికే కాకుండా, చుట్టుపక్కల ఉన్న మరో పది గ్రామాల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరంతరం వెలువడే వ్యర్థాలు, దుర్వాసన వల్ల స్థానికులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు అనేక రకాల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**వ్యవసాయం మరియు భూసారం దెబ్బతినే అవకాశం:**

ఈ ప్రాంతంలోని రైతులు తమ వ్యవసాయ భూములను నష్టపోయే అవకాశం ఉందని సతీష్ పేర్కొన్నారు. చెత్త నుండి వెలువడే రసాయనాలు భూమిలోకి ఇంకడం వల్ల భూసారం పూర్తిగా తగ్గిపోతుందని, దీనివల్ల పంటల దిగుబడి గణనీయంగా పడిపోయి రైతులు ఆర్థికంగా చితికిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు కూడా కలుషితమై భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తుతుందని తెలిపారు.

**పోరాటం ఉధృతం చేస్తాం:**

ప్రభుత్వం మొండిగా వ్యవహరించి ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణానికి మరియు ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఈ నిర్ణయాన్ని తక్షణమే ఆపివేయాలని, లేనియెడల అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..




# బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పూదరి రాజేందర్

**వెల్గటూర్ మార్చి26 (నేషనలిస్ట్ వాయిస్)**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామంలో బిఆర్ఎస్ నూతన కమిటిని మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్ అధ్యక్షతన గ్రామ శాఖ అధ్యక్షుడు గా పూదరి రాజేందర్ ను అలాగే యువత అధ్యక్షులు గా తరాళ్ల శేఖర్,గ్రామ ప్రధాన కార్యదర్శి మోకేనపెల్లి సాగర్,ఉపాధ్యక్షులుగా గౌరు తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం నిరంకుశ పాలన సాగుతోందని,ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ,కేవలం వారి అభివృద్ధి కోసమే అన్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని,రాబోయే కాలం లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన ప్రతిఫలం అందిస్తారని,2029 ఎన్నికల్లో తిరిగి రాష్ట్రం ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటారని తెలిపారు,పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉండలని కాంగ్రెస్ ఫైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, మార్కెట్ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,మూగల సత్యం,పెద్దూరి భరత్, కొప్పుల సురేష్,బాలసాని సత్యం,కొప్పుల సురేష్, కుమ్మరి వెంకటేష్,నైనాల అజయ్,ఇట్టాం నర్సయ్య,మెరుగు కొమురయ్య,భోగే రాజయ్య,అల్గునూరి సతీష్,వనపర్తి శ్రీనివాస్,పిట్టల



నాగరాజు,మోకేనపెల్లి బాబు,ఇట్టాం తిరుపతి,కళ్ళు నారాయణ,కండ్లే మధుకర్,పులి రమేష్,ప్రశాంత్,ధాంక రాజేందర్,ఎదునూరి చందు, కంచెట్టి రాజేందర్,భోగే ప్రేమ్ సాగర్,మహేందర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామిడి సీజన్ లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం గతం లో కన్నా ఎక్కువ దిగుబడి రాబడతాం

- చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి

**ఇబ్రహీంపట్నం, 26 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం మామిడి సీజన్ దృష్ట్యా రైతులు, వర్తకులు, సంబంధిత అధికారులతో కలిసి సమన్వయ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన పాలకవర్గం. పండ్ల రారాజు మామిడి సీజన్ నేపథ్యంలో బాటసింగారం పండ్ల మార్కెట్ లో మామిడి పండ్లు తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆదేశించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వర్తకులను కోరారు. రైతులకు అండగా పాలకవర్గం ఉందని. మార్కెట్ లో విశ్రాంతి గదులు కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పెద్ద సంఖ్యలో వాహనాలు వస్తున్నందున ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. అవసరమైతే పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేస్తానని నిఘా కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా మంచినీరు, వైద్య సదుపాయాలు రోడ్డు మరమత్తులు, శానిటేషన్ పనులు చేపడతామని చెప్పారు. మామిడి పండ్లకు కల్తీ రసాయినాలు వాడొద్దని. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆమోదించిన ఇథలీన్ పదార్థాలను వాడాలని సూచించారు. రైతులను ఇబ్బందులకు గురిచేసే వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం అన్నారు. నిఘా, విజిలెన్స్ విభాగం ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తుంది అన్నారు. గత ఏడాది ఒక లక్ష నలభై వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని చెప్పారు. ఈ ఏడాది దాన్ని మించుతామని అన్నారు. ప్రతి వారం పాలకవర్గం సమావేశమై ఏర్పాట్లు పర్యవేక్షిస్తామని చెప్పారు. రైతుల సంక్షేమశీ కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ, ఐపీఎం, పోలీస్. ట్రాఫిక్, ఫైర్ కి సంబంధించిన అధికారుల తో పాటు పాలకవర్గం వైస్ చైర్మన్ సి హెచ్. భాస్కర చారి. సభ్యులు జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, అంజయ్య, నవరాజ్, లక్ష్మి, గణేశ్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, తో పాటు మార్కెట్ అధికారులు సిబ్బంది పలువురు వర్తకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపేట పాఠశాలలో శ్రీరామ నవమి వేడుకలు, అలరించిన చిన్నారులు

**జన్నారం26మార్చి (నేషనలిస్ట్ వాయిస్ )**

జన్నారం మండలంలోని కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలు గురువారం కన్నుల పండుగగా జరిగాయి. పండుగను పురస్కరించుకొని విద్యార్థులు సీతారాముల వేషధారణలో మెరిసిపోయారు. చిన్ని రామయ్యగా, సీతమ్మ తల్లిగా అలంకరించుకున్న చిన్నారుల ప్రదర్శన అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బిక్కు మాట్లాడుతూ, విద్యార్థులకు చిన్నతనం నుంచే మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయురాలు సౌందర్య ఆధ్వర్యంలో విద్యార్థులకు రామాయణ విశిష్టతను వివరించారు. అనంతరం వేషధారణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించింది. పాఠశాల ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది.



మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక RNI : TGTEL/25/A4284



# మియాపూర్ డిపో లాంగ్ డిస్టెన్స్ సర్వీసులు బీహెచ్ఈఎల్‌లో విలీనం

## బస్సుల సంఖ్య 60 నుంచి 102కి పెరిగింది

**రామచంద్రపురం / నేషనలిస్ట్ వాయిస్: మార్చి 26:**

స్థానిక ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఆర్‌టీసీ) మియాపూర్ డిపోకు చెందిన లాంగ్ డిస్టెన్స్ సర్వీసులను రామచంద్రాపురం బీహెచ్ఈఎల్ డిపోలో విలీనం చేసింది. గతంలో మియాపూర్ డిపో నుంచి రామచంద్రాపురం స్టార్టింగ్ పాయింట్‌గా ఉండేవి. దీంతో ఇంధన ఖర్చు, సమయాభావం వంటి సమస్యలు ఎదురవుతూ వచ్చాయి. ఈ అంశాన్ని గ్రహించిన రవాణా శాఖ అధికారులు త్వరగా చర్య తీసుకుని, మియాపూర్ డిపో బస్సులను బీహెచ్ఈఎల్ డిపోలో మర్జి చేశారు. ఫలితంగా బస్సుల సంఖ్య 60 నుంచి 102కి పెరిగింది. "ఇది అంతరాష్ట్ర సర్వీసులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలకు బదులు టీఆర్‌టీసీ బస్సుల్లో ప్రయాణించి లాభం పొందాలి" అని డిపో మేనేజర్ మోహన్ రావు తెలిపారు. టీఆర్‌టీసీలో డీజిల్ కొరత ఏమీ లేదని, అన్ని సర్వీసులను సమయానుగుణంగా నడిపిస్తున్నామని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ మార్పుతో పటాన్‌చెరు, సంగారెడ్డి ప్రాంత ప్రయాణికులకు మరింత సౌకర్యం అందనుంది.






# నేటి కోదండ సీతారాముల కళ్యాణోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో తరలిరావాలి

## - ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 26.**

బయ్యారం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి ఆలయంలో లోకకల్యాణార్థం నేడు జరిగే సీతారాముల వారి కళ్యాణమహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ,అర్చకులు సుదర్శన చార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉదయం 10:00 గంటలకు ఎదుర్కోళ్ళు 12:05 నిమిషాలకు శుభ ముహూర్తంలో శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం,మధ్యాహ్నం 12:45 కోదండరామ ఫంక్షన్ హాలులో అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం జరుగుతాయని ఆలయ కమిటీ వారు తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగ జరుపుకోవడం ఆనావయితీగా వస్తుందని,ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకుంటారని సుదర్శన చార్యులు తెలిపారు.



# కొత్తపేటలో ప్రాణాలు తీస్తున్న గుడుంబా

- అమ్మకాలపై ప్రశ్నించిన విలేకరిపై దాడికి యత్నం.
- గ్రామాల్లో పెరుగుతున్న గుడుంబా దుకాణాలు.
- అధికారుల పర్యవేక్షణ కరువు.
- ప్రజల పాలిట శాపంగా మారుతున్న గుడుంబా.

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 26.**

పల్లెల్లో గుడుంబా గుప్పుమంటోంది. మారుమూల గ్రామాలు,గిరిజన తండాల్లో గుట్టుచప్పుడు కాకుండా సారా తయారు చేస్తున్నారు. అబ్కారీ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పల్లెల్లో నాటు సారా ఏరులై పారుతోంది. బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. గుడుంబా అమ్మకాలు చెయ్యొద్దంటూ ప్రశ్నించిన విలేఖరిపై దాడి చెయ్యడానికి ప్రయత్నించిన గుడుంబా వ్యాపారులు. కొత్తపేట గ్రామంలో చిన్న చిన్న షాపుల్లో నాటు సారా అమ్మకాలను కొందరు తమ ప్రవృత్తిగా కొనసాగిస్తున్నారు. పూరి గుడిసెల్లో బట్టీలను పెట్టి దొంగచాటుగా నాటు సారాను కాస్తుంటారు. సారాను ప్లాస్టిక్ ప్యాకెట్లలో నింపి గ్రామ సరిహద్దుల్లో ఇటుక బట్టీల కూలీలకు విక్రయాలు సాగిస్తున్నారు.

### మద్యం అధిక ధరలతో..

మద్యం ధరలు అధికంగా ఉండడంతో పేదలు గుడుంబా వైపు మొగ్గుచూపుతున్నారు. ఒక్కోసారా ప్యాకెట్టు తక్కువ ధరకే లభిస్తుండటంతో ధరలు అధికంగా ఉన్న మద్యాన్ని కొనలేక కూలీ పనులు చేసుకునే వారు సారాకు బానిసలవుతున్నారు. తక్కువ ధరకు దొరుకుతుందని హానికర పదార్థాలతో తయారు చేస్తున్న విషయం గమనించక నాటు సారాను తాగుతు పేద ప్రజలు తమ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

### ముందు కిరాణం..వెనుక అమ్మకాలు..

మండలంలో మారుమూల అటవీ ప్రాంత గ్రామాల్లోని కిరాణా దుకాణాలు మత్తును ఎక్కించే కేంద్రాలుగా మారుతున్నాయి. ముందు కిరాణం వస్తువులు విక్రయిస్తుండగా..వెనుక గుడుంబా,మద్యం అమ్ముతున్నారు. 180 ఎం ఎల్ గుడుంబా బాటిల్ రూ.30 చొప్పున లభిస్తుండడంతో వృద్ధులు,యువకులు సైతం దీనికి అలవాటు పడుతున్నారు. తక్కువ ధరకు దొరుకుతుండటంతో.. ఎక్కువగా తాగుతున్నారు. కొత్తపేట, నామాలపాడు ప్రాంతాల్లో ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు సైతం దీనికి బానిసలుగా మారుతున్నారు.

### దాడులకు దూరంగా ఎక్సైజ్ అధికారులు.

గుడుంబా నిర్మూలనకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నప్పటికీ...నిత్యం తనిఖీ చెయ్యాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం దాడులకు దూరంగా ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.




# జిల్లా కలెక్టర్‌ను కలిసిన నియోజకవర్గ నాయకులు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 26.**

ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి,కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబుతో కలిసి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహశబరిష్ ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసీ శాలువాతో ఘనంగా సత్కారించినట్లు కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బయ్యారం,గార్ల మండలంలోని పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారంతా కలెక్టర్ ను కలిసినట్లు తెలిపారు.



# బయ్యారం మండల ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 26.**



బయ్యారం మండల ప్రజలందరికీ శ్రీరామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకురాలు కల్పన సునీల్ నాయక్. సీతారాముల అనుగ్రహంతో ఈ నవమి మీ ఇళ్లల్లో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, నిండు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. రాములవారి కళ్యాణోత్సవంతో శ్రీ రామ నవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా శ్రీరాముని ఆదర్శాలు, ధర్మం, కరుణను అనుసరిస్తూ సమాజంలో శాంతి, సమగ్రతను పెంపొందించాలని కల్పన సునీల్ నాయక్ ఆకాంక్షించారు.

# LPG పేరుతో అదనపు ఛార్జీ వసూలు చేయొద్దు

## హోటల్ , రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక

**(నేషనలిస్ట్ వాయిస్)మార్చి 26, పినపాక ప్రతినిధి.**

హోటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఎల్పీజీ పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేసింది. గ్యాస్ కొరతను చూపిస్తూ అదనపు సేవల ఛార్జీ వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సీసీపీఏ) హెచ్చరించింది. దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పేరుతో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సీసీపీఏ స్పందించింది. ఎల్పీజీ గ్యాస్ పేరుతో కొన్నిహోటళ్లు, రెస్టారెంట్లు వినియోగదారుల నుంచి అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది. హెల్ప్ లైన్ నెంబర్లకు ఫిర్యాదులు వచ్చాయని, మీడియాలో కూడా వార్తలు వచ్చాయని వెల్లడించింది. మెనూలో పేర్కొన్న ధరలను మాత్రమే వసూలు చేయాలని, అదనంగా ఎలాంటి చార్జీలు ఉండకూడదని స్పష్టం చేసింది.



# పటాన్ చెరులో హైడ్రా కొరడా

**పాటన్ చెరు / (నేషనలిస్ట్ వాయిస్):**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంపటాన్ చెరు (మం) పాటి గ్రామంలోని ఆనంద్ నగర్ కాలనీలో అనుమతిలేని ప్రహరి గోడలు, షెడ్లు కూల్చివేసిన హైడ్రా, మండల రెవెన్యూ అధికారుల యంత్రాంగం. పాటి గ్రామం సర్వే నంబర్ 185,186,187,239,243,245,246,247 నుంచి 250 లలో గల ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితుల ఫిర్యాదు మేరకు నిన్న భూమిని పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్. ప్లాట్ల ఓనర్లకు న్యాయం చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఇచ్చిన భరోసా మేరకు బారి పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టిన అధికార యంత్రాంగం.





# మార్చి 29న 6వ తరగతి ప్రవేశ పరీక్ష

## - ప్రిన్సిపాల్ అశోక్ కుమార్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 26.**



బయ్యారం మండలపరిధిలోని నామాలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ల్లో 6వ తరగతి లో ప్రవేశ పరీక్ష మార్చి 29న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలులో ఆదివారం జరుగుతుందని ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ గురువారం తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష కు హాజరయ్యే విద్యార్థులకు హాల్ టికెట్స్ వెబ్ సైట్ లో పొందవచ్చని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వెబ్ సైట్ లో హాల్ టికెట్స్ ముందుగానే ప్రింట్ తీసుకొని పరీక్షా కేంద్రాలకు హాజరవ్వాలని విద్యార్థులకు సూచించారు.

# లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ ఎమ్మార్వో ఆఫీస్ లైన్ లో ఏజెన్సీ గిరిజన చట్టాల 'ఖూనీ'

## అక్రమ కట్టడాల వెనుక అధికారులు, నిద్రమత్తులో ఎమ్మార్వో

## బహుళ అంతస్తులు కట్టడాల వెనుక అంతా శ్రీనగర్ పంచాయతీ సెక్రటరీ కను సైగల్లో

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 26..**



లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీ లోపరిసరాల్లోని గిరిజన ప్రాంతాలు ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారుతున్నాయి. గిరిజనుల హక్కులను రక్షించాల్సిన 1/70 చట్టం, ఐటిడిఏ నిబంధనలు ఇక్కడ కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. కళ్ళముందే భారీ బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నా, ఎమ్మార్వో ఆఫీస్ వెళ్లే దారిలో బహుళ అంతస్తు నిద్రమత్తు వీడని ఎమ్మార్వో అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక భారీ స్థాయిలో అవినీతి హస్తం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు భూములు కొనడం లేదా భారీ కట్టడాలు చేపట్టడంపై కఠినమైన నిషేధాలు ఉన్నాయి. కానీ, కొందరు బడా వ్యాపారస్తులు గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, బినామీ పేర్లతో భూములను ఆక్రమించి కోట్లాది రూపాయల విలువైన వాణిజ్య సముదాయాలను, అపార్ట్మెంట్లను నిర్మిస్తున్నారు. కేవలం పైస్థాయి ఒత్తిళ్లతోనే ఈ అక్రమ సామ్రాజ్యం విస్తరిస్తోంది. స్థానిక రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు ఐటిడిఏ అధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ఉల్లంఘనలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. అక్రమ కట్టడాలకు నోటీసులు ఇవ్వాల్సింది పోయి, వాటికి మౌలిక వసతులు కల్పించడంలో చూపిస్తున్న ఉత్సాహం వెనుక ఉన్న మతలబు ఏమిటని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. మరోవైపు, ఎన్నికల సమయంలో గిరిజన హక్కుల గురించి గొంతు చించుకునే ప్రజాప్రతినిధులు, ఈ అక్రమ నిర్మాణాల విషయంలో మౌనం వహించడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనంగా నిలుస్తోంది. వీరి అండదండలు లేనిదే ఇంతటి భారీ నిర్మాణాలు సాధ్యం కాదన్నది బహిరంగ రహస్యం. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ భవనాల వల్ల డ్రైనేజీ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. భవిష్యత్తులో వరదలు సంభవిస్తే ఈ ప్రాంతం జలమయం అయ్యే ప్రమాదం ఉంది. గిరిజనుల భూములను, వారి సంస్కృతిని కాపాడాల్సిన రాజ్యాంగ విహిత చట్టాలు ఇక్కడ తుంగలో తొక్కబడుతున్నాయి. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక విచారణా కమిటీని ఏర్పాటు చేసి, లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీలో ఏజెన్సీ పరిధిలో గత ఐదేళ్లలో నిర్మించిన అన్ని బహుళ అంతస్తుల భవనాల అనుమతులను తనిఖీ చేయాలి. అక్రమంగా నిర్మించిన వాటిని తక్షణమే కూల్చివేయడమే కాకుండా, సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. లేనిపక్షంలో ఏజెన్సీ వ్యాప్తంగా గిరిజన గర్జన తప్పదని గిరిజన సంఘాల

# పేరెంట్స్ కమిటీతో సమావేశం నిర్వహించిన ఎంఈఓ

**గంపలగూడెం, (నేషనలిస్ట్ వాయిస్).**

విద్యార్థుల విద్యాభివృద్ధికి పాఠశాలల్లోని ఉపాధ్యాయులే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించి విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలని మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు అన్నారు. గురువారం నాడు ఊటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పదవ తరగతిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంఈఓ పివిడిఎల్ నరసింహారావు సమావేశం నిర్వహించారు. స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు గుమ్మా రామయ్య టెన్త్ క్లాస్ బ్రిడ్జి కోర్స్ గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిరోజు స్కూలుకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. ఎంఈఓ నరసింహారావు ఊటుకూరు ఎంపీపీ ఎన్హెచ్ డబ్ల్యూ పాఠశాలను, దుంది రాలపాడు ఎంపీపీ హెచ్ డబ్ల్యు స్కూలును సందర్శించి పాఠశాలల రికార్డ్స్ ను, విద్యార్థుల మధ్యాహ్న భోజనాలను పరిశీలించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు.




# పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

## భూదాన్ పోచంపల్లిలో బంద్ విజయవంతం

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 26**

యాదాద్రి భువనగిరి జిల్లా, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ భూదాన్ పోచంపల్లిలో విజయవంతమైందని పి.వై. ఎల్.పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. బంద్ సందర్భంగా మండలంలోని కాలేజీల్లో తరగతులను బహిష్కరించి విద్యార్థులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పగడాల శివ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. నిధులు రాకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నాయని,దీనివల్ల వేలాది మంది పేద విద్యార్థుల చదువు అర్ధాంతరంగా ఆగిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యారంగంపై చూపిస్తున్న నిర్లక్ష్యం వల్ల వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడుతోందని,కేవలం హామీలకే పరిమితం కాకుండా,పెండింగ్‌లో ఉన్న కోట్లాది రూపాయల బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ఫీజుల పేరుతో విద్యార్థులను వేధించకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు విద్యార్థుల న్యాయమైన హక్కుల కోసం పి.డి.ఎస్.యూ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని,ప్రభుత్వం స్పందించకుంటే అసెంబ్లీ ముట్టడికి కూడా వెనకాడబోమని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.తక్షణమే బకాయి పడ్డ నిధులన్నింటినీ విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యార్థి లోకాన్ని ఏకం చేసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు, విద్యార్థులు పోతగల నరసింహ,గోరుగంటి ముత్యాలు,కొలను మోహన్ రెడ్డి,ముషం ప్రవీణ్,అనిల్, చరణ్,వినయ్ కుమార్, ఉమేష్, వెంకటేష్,వర్షిత, కీర్తన,తులసి,తేజస్విని తదితరులు పాల్గొన్నారు.




# శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26**



శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, శాంతి, సహనం, విశ్వాసం వంటి విలువలు ఆదర్శమన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. యువత శ్రీరాముడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని తెలిపారు. సీతారామచంద్రుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంట సుఖశాంతులు నెలకొనాలని కోరుకున్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ఈ పర్వదినం అందరికీ శుభ ఫలితాలను అందించాలని నామ ఆకాంక్షించారు.

# భద్రాద్రి తరహాలో కరీంనగర్ మహాశక్తి ఆలయంలో

అంగరంగ వైభవంగా సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు సన్నాహాలు

లిఅత్యంత సుందరంగా ఆలయం ముస్తాబు

భద్రాద్రి తరువాత ఆ స్థాయిలో ఏర్పాట్లుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శ్రీకారం

ఒకేసారి 25 వేల మందికి అన్న ప్రసాదాలను సిద్ధం చేస్తున్న నిర్వాహకులు

భక్తులకు ఇబ్బంది లేకుండా చలువ పందిళ్లు, కూలర్ల ఏర్పాటు

భక్తులు వీక్షించేందుకు ఎల్ ఈడీ స్క్రీన్లను ఏర్పాటు

మజ్జిగను అందుబాటులో ఉంచిన ఆలయ నిర్వాహకులు

ఉదయం 9 గంటల నుండి శ్రీరామ నవమి వేడుకలు

నవమి వేడుకల్లో పాల్గొననున్న బండి సంజయ్ దంపతులు

సీతారామచంద్రుడి పెళ్ళికి పెద్ద ఎత్తున తరలిరావాలని కేంద్ర మంత్రి పిలుపు

**కరీంనగర్ బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్)**

తెలుగు రాష్ట్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు పేరు వినగానే ఠక్కున భద్రాచలం గుర్తుకొస్తుంది. అత్యంత అంగరంగ వైభవంగా భద్రాద్రిలో శ్రీ సీతారామచంద్రస్వామి దంపతుల పెళ్లి వేడుకలు జరుగుతాయి. వేలాది మంది భక్తులు ఆ పెళ్లి వేడుకలను స్వయంగా వీక్షించేందుకు ఎండను సైతం లెక్క చేయకుండా భద్రాద్రి వెళతారు. ఇప్పుడు భద్రాద్రి తరువాత ఆ తరహాలో సీతారామచంద్రస్వామి వేడుకలు జరిపేందుకు కరీంనగర్ వేదికగా మారింది. సాధారణ ప్రజలు నిర్వహించే పెళ్లి వేడుకల తరహాలోనే కరీంనగర్ లో రామయ్య, సీతమ్మ పెళ్లి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్యభారతి స్వామీజీ ఆశీస్సులతో ముగ్గురమ్మలు కొలువైన శ్రీ మహాశక్తి ఆలయాన్ని రామయ్య, సీతమ్మ పెళ్లి వేడుకల కోసం అత్యంత సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.

### చలువ పందిళ్లు...తప్పట్లు..తాళాలు..తలంబ్రాలు రడీ

పెళ్లంటే పందిళ్లు, తప్పట్లు, తాళాలు, తలంబ్రాలు అనే నానుడిని నిజం చేస్తూ అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ఇక తప్పట్లు, తాళాలు సరేసరి. ఒకేసారి 25 వేల మంది భక్తులు ప్రత్యక్షంగా వీక్షించేలా ఎల్ ఈడీ స్క్రీన్లను అమర్చారు. సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు హాజరయ్యే భక్తులందరికీ వేద పండితుల ఆశీర్వచనంతోపాటు తలంబ్రాలను అందజేయనున్నారు. ఉదయం 9 గంటలకు సీతారామచంద్రుడి పెళ్లి వేడుకలు ప్రారంభం కానున్నాయి. వేడుకలు నిర్వహించే అర్చకులు సామాన్యులకు సైతం అర్ధమయ్యేలా ఒక్కో ఘట్టాన్ని వివరించనున్నారు. మధ్య మధ్యలో స్వామి వారికి గాన సేవ చేస్తారు.

### విశాలమైన పెళ్లి పందిరి...తీరొక్క పూలతో అలంకరణ

రామయ్య-సీతమ్మ పెళ్లి వేడుకల కోసం శ్రీ మహాశక్తి ఆలయాన్ని అత్యంత సుందరంగా పూలతో ముస్తాబు చేస్తున్నారు. తీరొక్క పూలతో దేవాలయాన్ని సుందరంగా అలంకరిస్తున్నారు. విద్యుత్ కాంతులతో ధగధగలాడేలా ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. విశాలమైన పెళ్లి పందిరిని ఏర్పాటు చేసి పూలతో అలంకరిస్తున్నారు.





### కూలర్లు, మజ్జిగ, మంచినీళ్లు సిద్ధం..

ఎండాకాలం కావడంతో నవమి వేడుకలకు హాజరయ్యే భక్తులకు, చిన్నారులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు కూలర్లను ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే ప్రతి ఒక్క భక్తుడి దాహార్తిని తీర్చేందుకు మంచి నీళ్లు, మజ్జిగను అందుబాటులో ఉంచారు.

### 25 వేల మందికి సరిపడా ఘుమఘుమలాడే వంటకాలు రడీ

శ్రీ మహాశక్తి ఆలయంలో సీతమ్మ-రామయ్య పెళ్లి వేడుకలకు హాజరయ్యే భక్తులకు భోజన, ప్రసాదాలు సైతం అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 25 వేల మంది భక్తులు నవమి వేడుకలకు హాజరవుతారని అంచనా వేస్తున్న ఆలయ నిర్వాహకులు అందరికీ సరిపడా భోజనాలు, ప్రసాదాలను సిద్ధం చేస్తున్నారు. పెళ్లి సమయంలో ఏ విధంగా భోజనాలను సిద్ధం చేస్తారో... అదే తరహాలో మూడు రకాల కూరలు, సాంబార్, పెరుగు, స్వీట్, పులిహోర సహా ప్రత్యేక వంటకాలను వడ్డించేందుకు సిద్ధమయ్యారు. భక్తులకు భోజన సమయంలో క్యూ కట్టే పనిలేకుండా 5 స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక వంటశాలను ఏర్పాటు చేసి ఈరోజు రాత్రి నుండే వంటలు ప్రారంభించనున్నారు.

### సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు తరలిరండి

కరీంనగర్ లోని శ్రీమహాశక్తి ఆలయంలో నిర్వహించే సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. శ్రీరామ నవమి వేడుకలకు హాజరయ్యే భక్తులందరికీ ఇబ్బందుల్లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులందరికీ వేదపండితుల ఆశీర్వచనంతోపాటు తలంబ్రాలను అందజేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

# వెంటనే ఉపాధ్యాయ పెండింగ్ బకాయిలు చెల్లించాలి

- డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండీ షరీఫ్

పాలకుర్తి మండలం డిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

డిటిఎఫ్ మండల అధ్యక్షులుగా చిదురాల శ్రీనివాస్

**జనగామ జిల్లా, మార్చి 26 (నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పీఆర్సీ నివేదికను తక్షణమే అమలు చేయాలని డిటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు ఎండీ షరీఫ్ డిమాండ్ చేశారు. గురువారం పాలకుర్తి మండల డీటీయఫ్ నూతన కమిటీని ఎన్నుకున్న సందర్భంగా డిటీఎఫ్ మండల శాఖా సమావేశంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండీ షరీఫ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండల డీటీయఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా చిదురాల శ్రీనివాస్ , ఉపాధ్యక్షులుగా పి శోభారాణి , పి కమలాకర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా దేవగిరి సూర్యప్రకాష్ , కార్యదర్శులుగా ఎస్ విజేందర్ , జి ప్రణయ్ , జిల్లా కౌన్సిలర్లుగా సిహెచ్ వెంకట చారి, ఆడిట్ కమిటి కన్వీనర్ గా ఎం శ్రీనివాస్ లను ఎన్నుకయ్యారని, వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎండీ షరీఫ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం డిటిఎఫ్ పోరాటం చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయ పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పీఆర్సీ నివేదిక త్వరగా అమలు చేయాలని, మోడల్ స్కూల్స్, కేజీబివి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.





# "మా అవసరం-మీ అదృష్టం" పేరుతో భారీగా మోసం

## సిఐ. రాంనర్సింహారెడ్డి

**వెల్గటూర్ మార్చి26 (నేషనలిస్ట్ వాయిస్)**

లక్కీ డ్రా పేరుతో ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదువెల్గటూర్ లో జరిగిన మీడియా సమావేశం లో ధర్మపురి సిఐ ఎ. రాంనర్సింహారెడ్డి మాట్లాడుతూ ధర్మారం మండలానికి చెందిన కట్ట రమేష్(మేడారం), కళ్ళెం నరేందర్ రెడ్డి(ఎర్రగుంటపల్లి) అను వ్యక్తులు మా అవసరం మీ అదృష్టం అనే పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా లక్కీ డ్రా నిర్వహిస్తూ, అందులో గెలిచిన విజేతలకు పలు బహుమతులు అని ప్రకటిస్తూ ప్రజలకు మాయమాటలు చెప్పి, ప్రజల దగ్గర నుంచి ఒక్కో కూపన్ రూ.1116/- వసూలు చేసి ప్రజలను మోసం చేస్తున్నారనే సమాచారం మేరకు వారిని పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిశీచనైనది. ఈ సందర్భంగా లక్కీ డ్రా నిర్వహించి, ప్రజల నుండి మోసపూరితంగా డబ్బులు వసూలు చేస్తే వారిపై చట్టరిత్య కఠిన చర్యలు తిసుకోబడును అని, ప్రజలు ఇలాంటి మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగలరు అని తెలియజేసినారు. ఇట్టి సమావేశం లో సిసిఎస్ సిఐ ఎం శ్రీనివాస్, స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్, ఎస్సై అఫ్ పోలీస్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పాలకుర్తిలో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యం - ఝాన్సీరెడ్డి

ఇంటిగ్రేటెడ్ రూరల్ అర్బన్ డెవలప్‌మెంట్ నిర్వాహకులు

ఐఎస్ పిసి న్యూఢిల్లీ ఆధ్వర్యంలో ఝాన్సీరెడ్డి సమావేశం

**జనగామ జిల్లా, మార్చి26(నేషనలిస్ట్ వాయిస్):**



పాలకుర్తి నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ రూరల్ అర్బన్ డెవలప్‌మెంట్ నిర్వాహకులు కృషి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సూచించారు. గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశానుసారం పాలకుర్తి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రూరల్,అర్బన్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సిరెడ్డి(ఐఎస్పిఎస్) ఇన్స్టిట్యూషన్ సిస్టమ్స్ ప్లానింగ్ సెంటర్ న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామీణ,పట్టణ అభివృద్ధిని సమన్వయం చేస్తూ సమగ్ర అభివృద్ధి సాధించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, మహిళా సంఘాల బలోపేతం, యువతకు నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయ రంగానికి మద్దతు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి, అమలు చేయడంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఇలాంటి సమగ్ర కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, గ్రామాల నుంచి పట్టణాల వరకు సమాన అభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని, పాల్గొన్న సర్పంచులు తమ గ్రామాల అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని,అధికారులు కూడా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల మండలం గ్రామ సర్పంచులు,ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని కాపాడండి దేశాన్ని రక్షించండి

అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ (ఏఐకేఎంఎస్)

కేంద్ర కార్యనిర్వహకవర్గం

వేములపల్లి వెంకట్రామయ్య ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు

కామ్రేడ్ ఆశిష్ మిట్టల్ జాతీయ ప్రధాన కార్యదర్శి

రబీందర్ సింగ్ పాటియాలా జాతీయ నాయకులు




**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26**

గురువారం ఖమ్మంలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకెఎంఎస్) జాతీయ కమిటీ విలేకరుల సమావేశంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్ష కార్యదర్శులు వేములపల్లి వెంకట్రామయ్య, అశీష్ మిట్టల్, జాతీయ నాయకులు రబీందర్ సింగ్ పాటియాలా(పంజాబ్) పాల్గొని మాట్లాడారు. అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) కేంద్ర కార్యనిర్వహకవర్గ సమావేశం మార్చి 25, 26 రెండు రోజులు ఖమ్మంలో జరిగింది. ఈ సమావేశంలో "వ్యవసాయాన్ని కాపాడండి దేశాన్ని రక్షించండి" అనే నినాదంతో వ్యవసాయక విప్లవానికి ప్రజల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సెప్టెంబరు నెలలో ఖమ్మంలో జరుగు అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.విదేశీ సంస్థలతో సహా కార్పొరేట్ లాభాలను పెంచుకోవడానికి రైతాంగాన్ని, వారి జీవనాధారాలను కేవలం అనుబంధాలుగా, వనరులుగా మార్చి, బలహీనపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీవ్రతరం చేస్తున్న దాడులపై ఈ సమావేశంలో సవివరంగా చర్చించడం జరిగింది.జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకువస్తున్న వీబీ రామ్ జీ చట్టాన్ని కేంద్ర కార్యవర్గం తీవ్రంగా వ్యతిరేకించి తీర్మానాలను ఆమోదించింది. గ్రామ సభలు ఉద్యోగాలను నిర్ణయించి, కేంద్రం చెల్లింపులు చేసే పాత డిమాండ్ ఆధారిత చట్టానికి భిన్నంగా, ఈ కొత్త పథకం ఎటువంటి ప్రభావవంతమైన హామీ లేకుండా సరఫరా ఆధారిత ఉపాధి పథకంగా దీనిని అభివర్ణించింది. జల్ జీవన్ పథకాలు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణం వంటి కార్పొరేట్ సంస్థలకు ఆసక్తి ఉన్న గ్రామీణ పనులతో సహా, వి బి రామ్ జీ పథకం కేంద్ర పనుల కేటాయింపుపై ఆధారపడి ఉంటుంది. ఇది గత ఉపాధి హామీ పథకానికి అనుగుణంగా వేతనాలను ఉంచింది, అవి మార్కెట్ రేట్లలో సగం కంటే తక్కువగా ఉన్నాయి. ఇది 125 రోజుల గ్యారెంటీ ఇస్తున్నట్లు చెబుతోంది. కానీ అది రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ఇది కేంద్ర కేటాయింపులను కూడా గతంలోని 90% నుండి 60%కి తగ్గించింది.డిసెంబర్ 9, 2021న ఎస్కేఎం కు ఇచ్చిన హామీకి అనుగుణంగా కొత్త విద్యుత్ బిల్లు 2025ను ఉపసంహరించుకోవాలని సీఈసీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఈ బిల్లు అన్ని క్రాస్ సబ్సిడీలను రద్దు చేసి, నిరుపేద వర్గాలను పూర్తి వాణిజ్య ధరలకు గురిచేస్తున్నది. అంతేకాకుండా, స్మార్ట్ ప్రీ-పెయిడ్ మీటర్లను కూడా పెడతారు. దీనిని రైతాంగం వ్యతిరేకిస్తోంది. వినియోగదారులందరికీ 300 యూనిట్ల ఉచిత విద్యుత్ మంజూరు చేయాలని, సాగునీటికి ఉచిత విద్యుత్ అందించాలని, ధనికుల నుండి నష్టాలను వసూలు చేయాలని ఏఐకేఎంఎస్ డిమాండ్ చేసింది. విద్యుత్ అనేది మానవునికి అత్యవసరం. కంపెనీల లాభాపేక్ష కోసం వారిని చీకట్లోకి నెట్టలేరు. ఈ సమావేశం కొత్త విత్తన బిల్లు 2025ను కూడా వ్యతిరేకించింది. ఈ బిల్లు హానికరమైన జీఎం విత్తనాలతో సహా, పరీక్షించని విదేశీ విత్తనాలు, ఉచిత దిగుమతులను అనుమతిస్తుందని, విత్తనాలను స్వేచ్ఛగా అనుమతిస్తుందనీ. బ్లాక్ మార్కెటింగ్‌పై ఉన్న నిషేధాన్ని తొలగిస్తుందని వివరించింది. ప్రపంచ విత్తన మార్కెట్‌లో 90 శాతాన్ని కేవలం 6 ప్రధాన విత్తన కంపెనీలు నియంత్రిస్తున్నాయి. భారతదేశ విత్తన సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేందుకు మోదీ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు అత్యంత ప్రమాదకరమైనవి.మోదీ ప్రభుత్వం, ట్రంప్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద అవగాహన మరియు ఆ ఒప్పందాన్ని రైతు అనుకూలమైనదిగా చూపించే ప్రయత్నం, అమెరికా ప్రయోజనాల ముందు మోదీ ప్రభుత్వం దాసోహం అవుతోందని స్పష్టం చేస్తున్నాయని, ఇది భారత వ్యవసాయ 'స్వయం' అభివృద్ధిని నిలుపుకోవడాన్ని దెబ్బతీస్తుందని సీఈసీ కూడా భావించింది. సోయాబీన్, మొక్కజొన్న, పత్తి, ఇథనాల్, డిస్టిల్డ్ డ్రైడ్ గ్రెయిన్స్, కోడి మాంసం, పాలు మరియు పాల ఉత్పత్తులు, ఆపిల్స్‌తో సహా పండ్లు మరియు ఇతర వస్తువుల ఎగుమతులను విస్తరించడానికి ట్రంప్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న తరుణంలో, దిగుమతి సుంకాలను సగటున 37% నుండి సున్నాకు తగ్గించడం మరియు గతంలో ఉన్న 2.5%కి బదులుగా 18% ఎగుమతి సుంకాన్ని విధించడాన్ని ఆమోదించారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎమ్ ఎస్పీ) మరియు రుణమాఫీ సమస్యలపై పెండింగ్‌లో ఉన్న పోరాట డిమాండ్లతో పాటు, ఈ విధాన మార్పులకు వ్యతిరేకంగా జరుగుతున్న విధానాలపై అఖిల భారత ఉద్యమాన్ని కూడా విస్తరిస్తామని సీఈసీ. విశ్వాసాన్ని ప్రకటిస్తున్నది. ఈ చర్య సంయుక్త కిసాన్ మోర్చా .లోని ఇతర శక్తుల సమన్వయంతో తీసుకోబడినది. భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం దాదాపు రూ. 2 లక్షల కోట్ల విలువైన కార్పొరేట్ రుణాలను మాఫీ చేస్తూ, రైతులను అధిక మరియు పెరుగుతున్న ధరలకు గురిచేస్తోంది. దీనికి తోడు, బీజేపీ నాయకుడు మోదీ వాగ్దానం చేసిన మరియు వారు ఎన్నికలు నిర్వహించే రాష్ట్రాలలో బోనస్‌గా అమలు చేసే ఎం.ఎస్. స్వామినాథన్ కమిషన్ ఫార్ములా ప్రకారం కొనుగోళ్లకు హామీ కూడా ఇవ్వడం లేదు.భారీ స్థాయిలో భూసేకరణ, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాలకు మళ్లించడం వంటి అంశాలను కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) తీవ్రంగా పరిగణించింది. కరోనా సమయంలో స్పష్టమైనట్లుగా, భారతదేశంలోని ప్రజల మనుగడకు వ్యవసాయమే అతిపెద్ద రక్షణగాకవచంగావుంది. ప్రపంచ పోలీసుగా వివరిస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదం, ట్రంప్ ఆధ్వర్యాన యూదు దురహంకార ఇజ్రాయిల్, నేతన్యాహూ కలసి ఇరాన్ పై సాగిస్తున్న అత్యంత దుర్మార్గమైన యుద్ధాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నది. యుద్ధం వల్ల ఇప్పటికే భారత వ్యవసాయ రంగంతో సహా దేశంలోను, ప్రపంచంలోను ఆర్థిక వ్యవస్థలు ధరలు పెరిగి అతలాకుతలం అవుతున్నాయి. ప్రపంచ శాంతిని నెలకొల్పటానికి మన సరిహద్దుల వరకు వచ్చిన అమెరికా, ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధాన్ని ఖండించి ఆపాలని కోరుతూ ప్రకటనలు చేయాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం. ఖమ్మం పట్టణంలో భూదాన్ భూమిలో ఇండ్లు నిర్మించుకొని గత పది సంవత్సరాలకు పైగా నివాసం ఉంటున్న వారిపై బుల్డోజర్లను పంపి వారి ఇళ్ళను నేరమట్టం చేయటాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వ చర్య చట్ట వ్యతిరేకమని హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వులు కూడా రుజువు చేస్తున్నాయి. రాష్ట్రంలోని పేదల పంపిణీ కోసం నిర్దేశించిన భూదాన భూములను అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలుగా కానీ, వ్యవసాయ భూములుగా కానీ వెంటనే పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.ఈ ఉద్యమానికి, అలాగే కార్పొరేట్ ఆక్రమణల నుండి తమ భూములను, అటవీ సంపదను కాపాడుకోవడానికి గిరిజనులు మరియు ఇతర అటవీ నివాసులు చేస్తున్న పోరాటాలకు బలమైన ఊపునివ్వడానికి; అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఏ 2006) మరియు పర్యావరణ, అటవీ భద్రతా చట్టం లను సక్రమంగా అమలు చేయడానికి; మరియు గిరిజనలు, రైతులపై జరుగుతున్న అణిచివేతకు వ్యతిరేకంగా బలమైన అఖిలభారత పోరాటాన్ని నిర్మించడానికి."వ్యవసాయాన్ని, కాపాడండి దేశాన్ని రక్షించండి" అనే కేంద్ర నినాదంతో 2026 సెప్టెంబర్ 28 29 మరియు 30 తేదీలలో ఖమ్మంలో జరగనున్న తన నాలుగవ అఖిలభారత మహాసభ కోసం సన్నాహాలను ప్రారంభించాలని సి ఈ సి నిర్ణయించింది. ఈ సమావేశంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సుశాంత్ ఝా(పశ్చిమ బెంగాల్), రాంబిక్స్ (బీహార్), నిర్భయ సింగ్ (పంజాబ్), బాలచంద్ర సడంగి (ఒరిస్సా), దుర్గాప్రసాద్ (ఆంధ్రప్రదేశ్) జితేందర్ సింగ్ (పంజాబ్), హీరాలాల్ (ఉత్తరప్రదేశ్), చిట్టిపాటి వెంకటేశ్వర్లు (ఆంధ్రప్రదేశ్), వి కోటేశ్వరరావు (తెలంగాణ), ఎం బిక్షపతి (తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు), మండల వెంకన్న (తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ధరంపాల్ సింగ్ (ఉత్తరప్రదేశ్), శంభు ప్రసాద్ (బీహార్), ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బజ్జూరి వెంకట్రామిరెడ్డి, వై ప్రకాష్ పాల్గొన్నారు.అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) కేంద్ర కార్యనిర్వాహక వర్గం

# త్రివేణి పాఠశాలలో అంబరాన్నంటిన శ్రీరామనవమి ఉత్సవాలు

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26**

శ్రీరామనవమి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలను విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది అందరూ కలిసి విద్యార్థిని విద్యార్థుల చేత శ్రీ సీతారామచంద్ర స్వామి వారి మూర్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు వడపప్పు పానకం పులిహోరలు విద్యార్థిని విద్యార్థులకు పంచడం జరిగింది ఈ సందర్భంగా డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో శ్రీరామచంద్రుడు మర్యాద పురుషోత్తముడని రామచంద్రుని నుండి మర్యాద మరియు సాత్వికమైన జీవనము పితృవాక్య పరిపాలన మొదలైన ఉత్తమ లక్షణాలను విద్యార్థులు అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శ్రీరాముడు ప్రపంచానికి ఆదర్శ పురుషుడని ఆ పురుషోత్తముని జీవనము మానవాళికి నిత్యము ఆచరణీయమని ఆ విధంగా విద్యార్థిని విద్యార్థులు శ్రీరాముని యొక్క జీవితం నుంచి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.










# భగత్ నగర్ హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ నియామకం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

సంఘ శతాబ్ది ఉత్సవాల లో భాగంగా గురువారం రోజున భగత్ నగర్ హిందూ సమ్మేళన సమితి కమిటీ నియామకం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా అశోక్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా ఓంప్రకాశ్ , కోశాధికారిగా రమేశ్ తో పూర్తిస్థాయి కమిటీ ని ఏర్పాటు చేసి ,భగత్ సింగ్ హిందూ సమ్మేళన సమితిగా నామకరణం చేశారు.. హిందూ సమ్మేళనాన్ని ఏప్రిల్ 18 న శనివారం రోజున సాయంత్రము 6 గంటలకి భగత్ నగర్ లోని బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించడానికి కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించడం చేసింది. ఈ కార్యక్రమంలో భానుచందర్ విభాగ్ ప్రచారక్, నాంపల్లి శ్రీనివాస్,గజేందర్ రెడ్డి, రాజయ్య, రాజిరెడ్డి, రమేశ్, వేంకటేశ్వర్ రావు, మోహన్, శంకర్, విఘ్నేశ్వర్, దామోదర్,సత్తయ్య, వసంత మరియు ఎన్జీవోస్ కాలని,శాంతినగర్,వాసుదేవ కాలని, వేంకటేశ్వర కాలని, విఘ్నేశ్వర్ కాలని పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అనుసంధానం చేస్తూ ప్రతి మండల కేంద్రానికి ఆర్టిసి బస్సుల సౌకర్యం

- రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**(నేషనలిస్ట్ వాయిస్)వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించేందుకు వనపర్తి ఆర్టిసి డిపోకు కొత్తగా 20 ఆర్టీసీ బస్సులు కావాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి కోరారు గురువారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన అసెంబ్లీ హాల్ 1 లో నిర్వహించినా ప్రత్యేక సమావేశంలో పలువురు ఎమ్మెల్యే లు ఆర్టీసీ యాజమాన్యం, అధికారులు పాల్గొన్నారు

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ....**

వనపర్తి పట్టణంలోని ఆర్టీసీ డిపో బస్టాండ్ వైపు రోడ్డులో డిపో గోడలకు అనుసంధానంగా ఉన్న చిరు వ్యాపార సముదాయాలను, వెనకాలకు జరిపి కట్టుకునే విధంగా చేసి రోడ్డు వెడల్పుకు ఆర్టీసీ డిపో యాజమాన్యం సహకరించాలని ఎమ్మెల్యే కోరారువనపర్తి జిల్లా కేంద్రంలో 20 ఎకరాలలో కొత్త బస్ డిపో నిర్మించనున్నట్లు ఆయన తెలిపారుప్రస్తుతం ఉన్న పాత డిపో స్థలంలో పట్టణ అభివృద్ధిని కాంక్షిస్తూ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారువనపర్తి డిపోకు కొత్తగా 20 బస్సులను మంజూరు చేయాలని మంత్రి ని కోరారు వనపర్తి పట్టణంలో రెండు మినీ బస్సులను (సిటీ బస్సు మాదిరిగా) ఏర్పాటు చేయాలనిదీంతో వనపర్తి లోని విద్యార్థులకు వ్యాపారస్తులకు ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారువనపర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి ఆయా మండల కేంద్రాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారుపెబ్బేరు నుంచి కొల్లాపూర్ వయా యాపర్ల గుమ్మడం, గుమ్మడం తండా, చిన్న గుమ్మడం కలుపుతూ ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరిన



ఎమ్మెల్యేవనపర్తి నుంచి వయా మానాజిపేట్ మహబూబ్నగర్కు నాలుగు ట్రిప్పులు అదనంగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు వనపర్తి - పెద్దమందడి మండల కేంద్రానికి షటిల్ బస్ ఏర్పాటు చేసి రోజు పది ట్రిప్పులు తిరిగేలా చూడాలన్నారు

**వనపర్తి జిల్లా...**

రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్యాలయానికి నూతన భవన నిర్మాణం కోసం అప్పయ్యపల్లి దగ్గర కేటాయించిన స్థలంలో వెంటనే కార్యాలయ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకోరారు. అదేవిధంగా వనపర్తి, పెబ్బేరు పట్టణాల్లోని ఆర్టీసీ బస్టాండ్లలో నిర్మించనున్న సీసీ టీడు లకు సంబంధించి వనపర్తి బస్టాండ్ కు 2.50 కోట్లు మంజూరు అయి ఉన్నాయని, అదేవిధంగా పెబ్బేరు బస్టాండ్ లోని బెడ్ నిర్మాణా నికి రూ. 1. 20 కోట్ల రూపాయలు మంజూరై ఉన్నాయని వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు

# ప్రియాంక స్కూల్లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం

**ఇబ్రహీంపట్నం, 26 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, రేపటి శాస్త్రవేత్తలకు వేదికగా ప్రియాంక స్కూల్లో సైన్స్ ఫెయిర్.. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ప్రియాంక హై స్కూల్ లో విద్యార్థులు అద్భుతమైన సైన్స్ వర్కింగ్ వివిధ రకాల సృజనాత్మక ప్రాజెక్టులు ఆవిష్కరించారు. సైన్స్ కు సంబంధించిన పర్యావరణ పరిరక్షణ నమూనాలు ప్రదర్శించి పర్యావరణాన్ని ఎలా సంరక్షించుకోవాలో వివరించారు. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ప్రియాంక స్కూల్ ప్రిన్సిపల్ నీళ్ల భానుచందర్ మాట్లాడుతూ. విద్యార్థుల్లోని సృజనాత్మకతను పెంచడం సైన్స్ పట్ల అవగాహన కల్పించడం యువతను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే ప్రయత్నం అని చెప్పారు.. సైన్స్ ఫెయిర్ విద్యార్థులకు బహుమతులు ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జ్ రజిని మేడం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







# జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై చర్యలు తీసుకోవాలి

వనిత టీ స్టాల్ నిర్వాహకురాలు పాలమాకుల చిన్న మంజుల

**జనగామ జిల్లా, మార్చి26( నేషనలిస్ట్ వాయిస్):**

తమ జీవనోపాధిని దెబ్బతీసిన జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై చర్యలు తీసుకోవాలని వనిత టీ స్టాల్ నిర్వాహకురాలు దళిత మహిళ పాలమాకుల చిన్న మంజుల డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాదులో కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబుని కలిసిన వనిత టీ స్టాల్ నిర్వాహకురాలు పాలమాకుల చిన్న మంజుల వారికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిఎస్ఎంఎం (కేవిపిఎస్) జాతీయ కమిటీ సభ్యురాలు పల్లెర్ల లలిత, అంబేద్కర్ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు తిప్పారపు విజయ్ కుమార్, దళిత యువజన సంఘం జిల్లా నాయకులు గూడూరు కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



# సైడ్ డ్రైనేజీ నీ శుభ్రం చేయించిన కార్పొరేటర్ చామకూరి

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26**

గురువారం 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్లోని సైడ్ డ్రైనేజీలను మున్సిపాలిటీ సిబ్బందిని పెట్టి శుభ్రం చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, పొంగుపోగు రమేష్, యాదవ్ నరేష్, డాక్టర్ నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు..



# ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా బహిరంగ చర్చకు సిద్ధమా

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 26**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(ఎం మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ,ఎన్ ఆర్ జి ఎస్,కింద మండల కేంద్రంలో ఉపాధి కూలీలు 3 కోట్ల 33 లక్షల పనిచేశారు.అందులో 40% లేబర్ కాంటినెంట్ కింద 1.45 లక్షలు మండలానికి రావడం జరిగింది కానీ అట్టి నిధులను కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచిన సర్పంచులకు మాత్రమే ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా 10 గ్రామాలు టిఆర్ఎస్ బిజెపి గెలిచిన సర్పంచ్లకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దానికి వ్యతిరేకంగానే రెండు రోజుల క్రితం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది.కాంగ్రెస్ సర్పంచ్ ఉన్న దగ్గరే ఎన్ ఆర్ జి ఎస్. నిధులు విడుదల చేయడం సిగ్గుచేటని అన్నారు.కాంగ్రెస్ మండల నాయకుల్లారా ఖబర్దార్ రండి బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ హెచ్చరించారు.ఎమ్మెల్యే కలెక్టర్ ని అడ్డం పెట్టుకొని మండల కేంద్రంలో నిధులు రానివ్వకుండా బిఆర్ఎస్ సర్పంచ్లు ఉన్న దగ్గర నిధులు ఇవ్వకుండా ఎంతవరకు సమన్యాసం అన్నారు. మండల కేంద్రంలో రోడ్డు ప్రారంభించి సుమారు సంవత్సరం కావస్తున్న ఎమ్మెల్యే ఏ మాత్రం రోడ్డు పట్టించుకునే పాపాన పోలే కాంటాక్ట్ ను అడుగుతే డబ్బులు లేవని మేమేం చేయాలని చేతులెత్తేస్తున్నారు.సర్పంచ్ గెలిచి మూడు నెలలు కావస్తున్న గ్రామానికి ఏమి ఇచ్చారు.వచ్చిన నిధుల్ని ఎమ్మెల్యే ఇవ్వట్లేదని అతని ఇంట్లోనుంచి ఇచ్చేది ఉందా.ఆత్మకూరు మండల కేంద్రంలో గతంలో నగేష్ సర్పంచ్ ఉన్నప్పుడు ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి. బిఆర్ఎస్ మా మండల నాయకులు అంత సహకరించి గ్రామానికి మండలానికి వచ్చే నిధులన్నీ సక్రమంగా తెప్పించి అభివృద్ధి పథంలో నడిపించాం. రాబోయే రెండు సంవత్సరంలో ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య,ఏ ముఖం పెట్టుకొని గ్రామాల్లోకి వచ్చి ఓట్లు అడుగుతారో అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి బిజ్జాల సోమరాజయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూరెళ్ళ మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య,మండల కార్యదర్శి కొండపల్లి అబ్బ సాయిలు,జిల్లా నాయకులు కోరె బిక్షపతి యాస ఇంద్రారెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గట్టు శంకర్,మండల నాయకులు కోల సత్తయ్య,నాతి రాజు,మజ్జిగ రాంబాబు,నాతి స్వామి,ఎలిమినేటి ఎలేందర్,అశోక్ ఎలిమినేటి వెంకటేష్ బూడిద వెంకన్న, యువజన నాయకులు నాతి మల్లికార్జున్,గంగారపు రాజకుమార్, మహేష్,శశి తదితరులు పాల్గొన్నారు.



# కామన్‌పల్లి నేతకాని సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక!

**చెన్నారం 26 మార్చి (నేషనలిస్ట్ వాయిస్ )**

మంచిర్యాల జిల్లా పరిధిలో గల జన్నారం మండలంలోని కామన్‌పల్లి గ్రామంలో నేతకాని సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో సంఘం బలోపేతానికి,సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని నిర్ణయించారు.సంఘం అధ్యక్షులుగా గంధం చిన్నన్న,ఉపాధ్యక్షులుగా జునుగురు లచ్చన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జనరల్ సెక్రెటరీగా దుర్గం రాజేందర్, జాయింట్ సెక్రెటరీగా జునుగురు వెంకటేష్,సెక్రెటరీగా జునుగురు సుదర్శన్, క్యాషియర్లుగా జునుగురు శ్రీనివాస్,జాడి వెంకటేష్,ప్రచార కార్యదర్శిగా కామెర గంగన్న, సలహాదారులుగా జాడి భానేశ్,తాల్లపెల్లి రాజేష్,జునుగురు గంగన్న,కామెర భానేశ్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గంధం చిన్నన్న మాట్లాడుతూ..తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అభివృద్ధికి,సభ్యుల ఐక్యతకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ సీతారామ దివ్య చరితం రచయిత మంజుల పత్తిపాటి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 26**

జనకాత్మజా జానకీ జగదంబ రూపిణి జ్యోతిర్మయి,
శుభలక్షణ శోభితాంగి శశిముఖి శాంతస్వరూపిణి;
రఘువంశ తిలకుడైన రాముని హృదయరత్నమై,
భువనమంత వెలుగొందె భక్తజన పావన సౌభాగ్యము!
మృదుమందహాస విహారిణి మానస సరస్సు కమలమై,
మంగళ గుణగణ గర్భిణి మాతృస్వరూపిణి మాధుర్యమై;
అరణ్యాంతర గాఢవిపినమున అనుబంధమై నిలిచినది,
అనురాగ దీప్తి సాక్షిగా అచంచల సత్యసంకల్పమై!
రామో విగ్రహవాన్ ధర్మో రమణీయ గుణసాగరో,
సీతా సహచర్యమున్ సదా సౌమ్యమూర్తి సుపావనుడు;
సముద్రం సైతం సంభ్రమించు శౌర్య గంభీర వైభవం,
సేతుబంధ కీర్తి సాక్షిగా సాగరమే స్తుతించెను!
విరహాగ్ని వేడిలోనూ విశ్వాస దీప్తి మాయంకాక,
సీతా హృదయం సత్యసింధు స్ఫటికమై నిలిచెను;
రాముని నామస్మరణే రక్షణమై మార్గదర్శిగా,
ధర్మదీపికగా దివ్యదాంపత్య గాథను నిలిపెను!
అశోకవాటికలో ఆర్తిగా నిలిచిన ఆ మంగళ రూపం,
అమృతధారల కన్నీరై ఆకాశమున్ పలికె గాథ;
ఆ దుఃఖ గాఢతను చీల్చి ఆంజనేయుని దర్శనముతో,
ఆశల చిగురులు విరిసె ఆత్మవిశ్వాస సాక్షిగా!

లంకాపురి లయగర్జనలో రామబాణ జ్వాలలతో,
దశముఖ దర్ప దహనమై ధర్మజయం ఘోషించగా;
సీతా రాముల కలయికలో సర్వలోక మంగళ గానం,
సత్యసంధాన సౌభాగ్యమై సకలజన హృదయముల నిండె!
శ్రీరామ సీతల నామమిదే శాశ్వత మంత్రస్వరూపము,
చిత్తశుద్ధి చెలిమెలై చిగురించే చైతన్య దీపము;
భక్తి పరవశ తరంగిణిలో భవసాగరము దాటించు,
పరబ్రహ్మ సాక్షాత్కార పథమిదే పావన సత్యము
చైత్రమాస శుక్లపక్ష నవమి పుణ్యకళ్యాణ పర్వదినంబున,
సేవాసౌభాగ్య సుధాసింధువై నా చిత్తమున్ పరిపూర్ణమై;
మంజుల పత్తిపాటి మృదులకరాంబుజములందు
శ్రీ సీతారామ కల్యాణ కృత్యము సుగంభీరమై సాగుచుండగా,కరుణామయ! కటాక్ష కృపాప్రవాహమే కలిగించితివి ఈ మహాభాగ్యమున్ రామయ్య!
భక్తి పరవశ హృదయంతో శరణాగతి సమర్పించగా,
జన్మార్థక పరమసాఫల్యమై జయనినాదములై విరిసె!
శ్రీ సీతారామ చరణారవింద సేవాసుధా ప్రసాదమున్ స్ఫూర్తి సింధువై,మంజుల కలమున్ కళామాత కృపతో



పద్యరత్నాల వికాసమై;భక్తహృదయ భావసుమాల వాక్సుధా ప్రవాహమున్ వెలిగించగా,
సీతారామ కటాక్షమే ధన్యజీవిత సత్యమై నిలిచె!
శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు!

**రచన: మంజుల పత్తిపాటి**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,**
**చరవాణి 9347042218**

# బదిలీ పై వెళ్తున్న డాక్టర్లకు సన్మానం

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మార్చి 26**

కామేపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు డాక్టర్ నెల్లూరి చందన కి, డాక్టర్ గుంపుల శిరీష కు ఉన్నత వైద్య లో స్థానం సంపాదించి బదిలీ పై వెళ్తున్న సందర్భంలో ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చందూ నాయక్, జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ ప్రదీప్ బాబు , జిల్లా ఎన్ సీ డి ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎన్ హెచ్ ఎమ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీమతి దుర్గా పాల్గొని .డాక్టర్ నెల్లూరి చందన, డాక్టర్ శిరీష వైద్య సేవలను, అంకిత భావాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా కామేపల్లి ఫార్మసీ ఆఫీసర్ కొత్తపల్లి కృష్ణారావు తానే వ్రాసిన ఇద్దరు వైద్యాధికారుల పేరు మీద .అక్షర కవితలను చదివి జ్ఞాపిక గా బహుకరించారు.కృష్ణారావు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ చందూ నాయక్ మాట్లాడుతూ... “డాక్టర్ చందన ని చూస్తే నాకు అసూయ కలుగుతుంది...ఎందుకంటే ఒకవైపు బయట రోగులను చూస్తూ.. ఎన్ హెచ్ ఎమ్ జాతీయ స్థాయిలో ఏ ప్రోగ్రాం అయినా సమర్ధంగా నిర్వహించడం... కామేపల్లి పీ హెచ్ సీ నీ టాప్...5 లో నిలబెట్టిన ఘనత డాక్టర్ చందన కే దక్కుతుంది“ అన్నారు.అలాగే డాక్టర్ గుంపుల శిరీష కూడా ఎంతో సమర్ధవంతంగా... విధులను నిర్వహించారని కొనియాడారు.జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి డాక్టర్ ప్రదీప్ బాబు మాట్లాడుతూ ఇద్దరు మహిళా వైద్యులు సమర్ధంగా విధులు నిర్వహించారని అన్నారు.ఎన్ సీ డి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ “రెండు కొప్పులు ఒకే చోట ఉంటే సరిపడదు “ కానీ దానికి భిన్నంగా ఇద్దరూ ఒకరికొకరు సహకరించుకుని కామేపల్లి మండల ప్రజల్లో ఉన్నత స్థానం పొందడం ఇక్కడే చూస్తున్నాను“ అన్నారు.ఇంకా డాక్టర్ రత్నా మనోహర్, స్టాఫ్ నర్స్ పుష్పలత... డాక్టర్ నెల్లూరి చందన ని, డాక్టర్ శిరీష సేవలను గుర్తు చేసుకున్నారు.డిప్యూటేషన్ పై వెళ్ళిన ఫార్మసీ ఆఫీసర్ సిరాజున్నీస బేగం ఇద్దరు వైద్యాధికారుల వైద్య సేవలను కొనియాడారు.ఫార్మసీ ఆఫీసర్ కొత్తపల్లి కృష్ణారావు తన పాటలతో, కవితలతో వైద్యాధికారులు, పీ హెచ్ సీ స్టాఫ్ ను ఆకట్టుకున్నారు. ఇంకా ఈ సన్మాన సభలో గతంలో ఇక్కడ పని చేసి బదిలీ పై వెళ్ళిన హెల్త్ సూపర్వైజర్ ఎమ్. రాజు , జాబిశెట్టి శ్రీనివాస్ రావు.. పదవీ విరమణ చేసిన పీ హెచ్ ఎన్ కళావతి , సి హెచ్ ఓ సుధారాణి పాల్గొన్నారు.







# చిన్నంబావి మండల నూతన ఎస్సై రామన్ గౌడ్ ను సన్మానం చేసిన

## చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల నూతన ఎస్సై గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై రామన్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చిన్నంబావి మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతపాగ సుధాకర్, సంకటి మద్దిలేటి, సంపంగి మద్దిలేటి, మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దేవని రమేష్, చిన్నమారూర్ గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ నూతనంగా వచ్చిన ఎస్ఐ రామన్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుస్తూ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నంబావి మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శాంతి భద్రత కొరకై పాటుపడాలని, గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాల్లో ప్రత్యేకంగా నిఘా సీసీ కెమెరాల ప్రత్యేక, ఉన్న సీసీ కెమెరాలు పనిచేసే విధంగా గ్రామాల వారిగా పరివేక్షణ చేసి శాంతిభద్రలు పరిరక్షించాలని సందర్భంగా ఎస్ఐ రామన్ గౌడ్ గారిని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ చిన్నంబావి మండలంలో అన్ని గ్రామాలలో అన్ని గ్రామాల ప్రజలు మరియు వివిధ పార్టీ నాయకులు శాంతి భద్రతలను కాపాడడం కోసం పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా అన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. పోలీస్ వ్యవస్థ ప్రజల భద్రత కోసమే పనిచేస్తుందని, అందుకే ప్రజలు పోలీసులకు సహకరించి శాంతి భద్రతలను కాపాడాలని కోరారు.



# కరకగూడెం మండల ఎన్సీపీ ఎన్వైసీ అధ్యక్షుడి నియామకం

## భారీ స్థాయిలో గిరిజనుల జాయినింగ్‌కు సిద్ధం.. మద్దిశెట్టి

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 26**




ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలానికి చెందిన కరకగూడెం మండల ఎన్సీపీ ఎన్వైసీ అధ్యక్షుడిగా కొమరం రవీందర్ కి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరువూరు, కంచికచర్ల, నందిగామ నియోజకవర్గాలకు సంబంధించిన నాయకులకు కూడా నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ & ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ అయిన మద్దిశెట్టి సామేలు.మాట్లాడుతూ, రాబోయే నెల 10వ తేదీన ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ ఆధ్వర్యంలో సుమారు 5,000 మంది గిరిజన శివశక్తుల పూజారులు పార్టీలో చేరనున్నారని తెలిపారు.ఈ భారీ జాయినింగ్ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ జాతీయ నాయకత్వాన్ని ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ విస్తరణలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో ఎన్సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ మీడియా సెల్



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656